(శ్రీ) జి. లచ్చన్న :—మీ వద్దకు రావడానికి క్రొత్త వారని కాని తెలియని వారని కాని మీరు అనుకుంటే అది భ్రమ కాదా. మీరు ఎప్పుడు ఎందులోనికి వచ్చారో, ఎప్పుడు వేరు పడ్డామో మీరు, నేను క్రొత్తగా చెప్పుకున్నా లోకానికి తెలిసినదే కదా.

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—మనం ఇది బాగా ఆలోచించి నిర్మాణాత్మకంగా యోచించాలి కాని మరొకటి కాదని మా ప్రక్క ఉన్న సభ్యులకు కూడా వినయపూర్వకంగా కోరుతున్నాను. కోపంతో కొంతమంది ప్రసిడెంటు రావాలి అంటారు. ప్రసిడెంటు యాలు ఏ ప్రాబ్లమ్‌ను సాల్వ్ చేస్తుంది? ఎట్లా సాధ్యం అవుతుంది? ప్రజాస్వామికం అంటే ఏమిటి? మనం కోరుకుంటే వస్తుందా? బస్సులు తగలబెడితే వస్తుందా? రాళ్లు విసిరితే వస్తుందా? ఒకవేళ వస్తే అటువంటి ప్రజాస్వామికం ఎన్నాళ్లు ఉంటుంది? ఎంత ప్రమాదమైన మాట? ఎంత అసందర్భమైన మాట? మనకు నిజంగా ప్రజాస్వామికంలో నమ్మకం ఉంటే మనప్రజలు స్వేచ్ఛగా బ్రతకాలని మనం కోరుకుంటున్నట్లయితే మన అభివృద్ధి అడ్డంలేకుండా సాగిపోవాలనుకుంటే ఏదో గోలచేసినంతమాత్రాన ప్రజాస్వామికము పోయేటట్లయితే పార్ల మెంటరీ డెమోక్రసీ పోయేటట్లు వుంటే ప్ర జా శా స న స భ కు హక్కు లేకుండాపోతే.....

(శ్రీ) సి. వి. కె. రావు :—ప్రెసిడెంటురూలు కావాలనేవారు కంప్లీటుగా రద్దుచేయాలని అనడం దు. మనకోరికలు వస్తూఉంటాయి.

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—అందుకని ఊరికే పార్టుసైకెడుసెన్ ఇదంతా అని మనవిచేస్తున్నాము. అధికారంలో మనలందరకు తెలుసును. మంత్రులుగాని ముఖ్యమంత్రిగాని శాసనసభ్యులుగాని మనకు శాశ్వతత్వం ఎక్కడఉంది? ఎవరూ కూడా పట్టా ఇవ్వలేదు. ఏ సంవత్సరాలు యిచ్చారు, తరువాత ఎవరికిపట్టా యిస్తారో? కాబట్టి చానిని మనం దృష్టిలో పెట్టుకోకుండా ఊరికే కేకలు వేసినంతమాత్రాన చానివల్ల ఏమిలాభంవస్తుంది. పో నీ అయ్యా, ఏదో ముఖ్యమంత్రిగారుపోతే, లచ్చన్నగారితోసహా నేను చాలా అడ్డంగాతిన్నాను, ఆయనకు.....

(శ్రీ) జి. లచ్చన్న: —మీరుపోతే మీకులంనుంచి యింకొకరువస్తారు. దానివల్ల నాకేముంది?—

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి: —ఏదోకొంచెం తెలంగాణాలో కొంచెం.....

(శ్రీ) జి. లచ్చన్న: —అటువంటిది ఏమీలేదు.

(శ్రీ) కె బ్రహ్మానందరెడ్డి: —అదేభయం. అక్కడ వెస్టెడ్ యింటరెస్టు యిక్కడ వెస్టెడు ఇంటరెస్ట్ కలిసి తెలంగాణా గొంతునొక్కేస్తారేమోనని నాభయం.

(శ్రీ) జి. లచ్చన్న: —పర్సనల్ యింటరెస్టు పోతుందేమోనని మీభయం. ఇందులో వెస్టెడు ఇంటరెస్టు ఏమిటి? యిప్పుడు వచ్చినటువంటిప్రమాదం ఏమిటి? మీరులేకపోతే తెలంగాణాకువచ్చే ప్రమాదంఏమిటి. తెలంగాణాను ఏమిరకరణచేశారో 10 మాసాలు చూశాము. చాలాచూశాము. తమ రాజ్యంలోనే వచ్చింది. వేరేఎవరిని ఆనవలసిన అవసరంలేదు.

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి: —మారాజ్యంలో రాలేదు అని నేను మనవి చేస్తున్నాను. అధ్యక్షా. అదికూడా పాపం ఒక డిసిల్యూషన్ మెంటు, లేకపోతే ఒక నిస్పృహ. ఒక చేతకానితనంలో వచ్చినటువంటి కోరికతప్ప మరొకటికాదు.

(శ్రీ) జి. లచ్చన్న: —అది పొరపాటు. మీరు ఎలాగయినా పోవడానికి మరొకమార్గం లేదని చెప్పుకున్నామనికాదు. రోగంవస్తే విచారణచేయాలి. మీపార్టీలోవచ్చింది. ఆందోళన తెచ్చింది ఎవరోకాదు. స్వయంకృతాపరాధం వల్ల జరిగిన తదుపరి శ్రీరంగనీతులు చెప్పినందువల్ల ప్రయోజనంవముంది?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి: —బయట ఉపన్యాసాలమాదిరి చెబితే ఎట్లా?

(శ్రీ) జి లచ్చన్న: —బయట ఉపన్యాసములకంటె అధ్వాన్నంగా మీరు యిక్కడ మాట్లాడుతున్నారు.

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి: —కూర్చోండి. నేను మనవిచేస్తున్నాను. పోనీ అయ్యా. నిజమే. ఏదయినా ఒక ముఖ్యమంత్రిపోతే రాష్ట్రం కాగుపడితే ఆలోచించవలసిన విషయమే. రాష్ట్రశ్రేయస్సుకి ఇది ఒకటే అడ్డంఅయితే తప్పకుండా ఆలోచించాలి. ఎంతగట్టివాడయినా, ఎంతసమర్థుడయినా యెంత ప్రజావిశ్వాసం ఉన్నప్పటికి ఆలోచించవలసిన విషయమే. కాని అదిమార్గం కాదే. దానివల్ల అనేక వీధ్రపరిణామాలు వస్తాయి తప్ప దానివల్ల సమస్య పరిష్కారం అయేదిలేదని మనవిచేస్తున్నాను. ఏదయినా అటువంటి సందర్భంగా కొంతమంది స్నేహితులు అనుకుంటే అది పొరపాటు. తప్పుమార్గమనికూడా నేను మనవి చేస్తున్నాను. మనం చూడవలసినది అభివృద్ధిని సాధించడం ఎట్లా? నిజంగా యిప్పుడు లచ్చన్నగారు అనుకున్నారు అనుకోండి, వాకాలంలో వచ్చిందని. నిజమే నేను ఒప్పుకున్నాను. పాపాలకు భైరవుడిలాగా నేను ఒప్పుకున్నాను. నేను ఒప్పుకోవలసిన అవసరంలేదు. నేను యింతకుముందు ముఖ్యమంత్రులు చేసినవారిపైన యింకా మంత్రులు చేసినవారిపైన నింద నెట్టేసి నాకు భాగం

లేదని నిరూపించుకోగలిగిన శక్తి ఉంది, తీరాగ్గు. కాని నేను యిప్పుడు అధికారంలో ఉన్నాను కాబట్టి నిజమే ఎవరుచెప్పినప్పటికి బాధ్యతఅంతా దానిని నివారించవలసిన బాధ్యత నాదెన్తైన వేరుక న్నాను. నింగలు వీయదలుచుకుంటే ఎవరిపైన నిందవేయడానికైనా తెక్కలప్రకారం రుజువుచేస్తాను. నేను ముఖ్యమంత్రిగా అనేకకోట్లు అదనంగా సర్ప్లస్ వెచ్చించానని లెక్కల పూర్వకంగా రుజువుచేయబడినది. ఎవరిపైననో నిందవేయాలనికాదు. ఈ దేశంలో ఎవరో కొంతమంది కల్పించినటువంటి విషం మనస్సులలోకి హృదయాలకు వచ్చింది, దానిని ఎట్లా తొలగించాలి. ఎట్లా సమైక్యభావాన్ని పోషించి ఒకరితో ఒకరుకలిసి బ్రతకాలని ఆలోచిస్తున్నాము. కొంతమంది సర్వీసులలోగాని వ్యాపారంలోగాని యిదివరకు తెలంగాణాలో స్ట్రాంగ్ హోల్డు ఉండినవారు మళ్లీ అది సంపాదించాలని చేసిన ప్రయత్నఫలితమే ఈ అలజడికి కారణంకాని యింకొకవిధంకాదు. ఒకరిపైన నిందవేయడానికి సిద్ధంకాలేను. తెలుగుజాతి బాగుపడడం చాలమందికి యిష్టంలేదు. వారి పేర్లు నేను తేదలచుకోలేదు. నేను మొదటినుంచి ఈరాష్ట్రంలోనేకాదు ఎక్కడికి పోయినప్పటికి అన్నిప్రాంతాలవారు సమైక్యంగా జీవించి వీయాలని కోరుతుంటాను. కలకత్తా, బాంబే, ఢిల్లీవారు ఏప్రాంతంవారైనా మనరాష్ట్రానికివచ్చి అభివృద్ధిపరచి బాగుపడండి, మాప్రజలను బాగుపరచండి అని కోరుకుంటున్నాను. ఇప్పుడు పరిస్థితులు కనుకచూస్తే యిటువంటి వారివల్ల ఎంత ప్రమాదముందో తెలుస్తున్నది. అయినప్పటికి ముఖ్యమైనసమస్య మనస్సుమార్చుకోడం. దేశసమైక్యత కావాలి. అన్నిరాష్ట్రాలలో ఏభాష మాట్లాడుతున్నప్పటికి దేశంలో అన్ని భాషలవారువచ్చి నివసించే అవకాశం ఉండాలి. అక్కడ ఉన్న ప్రజలతో సమైక్యతతో బ్రతికే అలవాటు నేర్చుకోవాలి. తగాదాలు పెట్టే కేతిగాళ్ళు ఏమయినా చేస్తే వారి గొంతుకే వస్తుందని హెచ్చరిస్తున్నాను. తెలిసిన విషయాలపైన మనవిచేస్తున్నాను. వాలుగు కోట్ల స్నేహితులు ఒక భాష మాట్లాడేవారు, యింకా యిచ్చి పుచ్చుకోవడం జరిగినటువంటివారు, వారి పిల్లలను వీరికి వీరి పిల్లలను వారికి యిచ్చి పుచ్చుకున్నటువంటివారు. ఒకే రకమైన జీవితం గడుపుతున్నవారు, చరిత్రలో కొన్ని కారణాలవల్ల వేరు పడినా మళ్లీ కలిసిన వారిని కొంతమంది చేసి చిలికలు పెట్టే ప్రయత్నం చేసేవారిని చేయవద్దు, చేయవద్దు, చేయవద్దు, అలా ప్రయత్నం చేస్తే వచ్చే పరిణామాలను ప్రమాదాలను వారే అనుభవిస్తారని మాత్రం మనవి చేస్తున్నాను. మనం జాగ్రత్తగా చూడాలి. నిజమే ఏదయినా తెలంగాణా ప్రాంతం కావచ్చు. వేరొక ప్రాంతం కావచ్చు. ఏదయినా సరే కొన్ని అసందర్భంగా జరిగి ఉంటే అన్యాయాలు జరిగి ఉంటే దానిని మనం తప్పకుండా రెక్టిఫై చేయాలి. ఉదారంగా రెక్టిఫై చేయాలి అని వినయపూర్వకంగా మనవిచేస్తున్నాను. మనం ఈ ప్రాంతం ఆ ప్రాంతం అని మనస్సులో పెట్టుకోకుండా అక్కడ కాస్త ఎక్కువైతేనేం, యిక్కడ కాస్త ఎక్కువైతేనేం అనే మనస్తత్వం అందరిలోనూ పర్వడితే అభివృద్ధి జరగదు. అక్కడ ఎక్కువ జరిగింది అని అనుకుంటే ఆ మనస్తత్వం యింకా పెరుగుతుంది తప్ప తరగదని మనవిచేస్తున్నాను. ఉదారంగా ఉండాలి. నేను యివ్వాళ రాయలసీమకు

నాలుగు రూపాయలు ఎక్కువ ఖర్చు పెడితే ఇక్కడ స్నేహితులు ఏమీ అనరు, సర్కారు జిల్లాలో మెట్ట ప్రాంతానికి నాలుగు రూపాయలు ఖర్చు పెడితే అనే టటువంటి స్నేహితులు లేరు. అట్లాగే తెలంగాణా ప్రాంతంలో నాలుగు రూపాయలు ఎక్కువ ఖర్చు అయినా జరుగకూడదనే మాట ఎవరంటారో మనం ఏదో లెక్కలు తేల్చుకుందాము. దాని విషయం కాదు. దాని కంటె ఎక్కువ ఖర్చు పెట్టవలసిన అవసరం తెలంగాణా ప్రాంతమే కాదు, మెట్ట ప్రాంతానికే కాదు ఖర్చు పెట్టి తీరాలి. తీరితేనే ప్రజలలో విశ్వాసం కలగడానికి అవకాశం ఉంటుంది. ముందు రోజులలో ఎవరైనా శాసనసభ ఉండనీయండి, ఈ మంత్రి వర్గం ఉండనీయండి యిటువంటి మధ్యరకంగా మనసులు చేరచడానికి ప్రయత్నాలు సాగకుండా యివ్వడే తుదిముట్టించాలి అని వినయపూర్వకంగా మనవి చేస్తున్నాను. ఈ జాతి సమగ్రంగా సమైక్యంగా బ్రతకాలి, ఎంతో భవిష్యత్తు ఉందని నేను ఈ రోజున మనవిచేస్తున్నాను. ఎన్నో సార్లు చెప్పాను. భగవంతుడు కల్పించిన ఒనరులను జనంలో ఉండే శక్తిని వినియోగించి ఆవేశం తగ్గించుకుంటే మంచిది. భవిష్యత్తును చక్కగా సమైక్యంగా బ్రతికి బాగా అభివృద్ధిలోకి తీసుకువచ్చి జాతిని అభివృద్ధి చేయగలిగిన శక్తి ఈ జాతికి ఉంది, అది మనం పోగొట్టుకోరాదని మనవిచేస్తున్నాను. కోపతాపాలకు, ఆవేశాలకు లోనై, జాత్యాభిక ప్రయోజనాలకు లోనై, ఏ మాదిరి సంకుచిత దృక్పథముతో ఆలోచించినా ప్రమాదకరమైన పరిస్థితి అవుతుందని మనవిచేస్తున్నాము. ఈ సందర్భముగా కొన్ని విషయాలు నోటీసుకు వచ్చినవి. కొంత మంది స్నేహితులు సంవత్సరమునుంచి జాప్యారంగా లేక ఇంకా శీఘ్రముగా చేస్తే ఈ ప్రమాదానికి రాదేమో అనేమాట చెప్పి ఉన్నారు. కొంత జాప్యం ఉంటే ఉండవచ్చు, వెనుక రోజులలో, కాదనలేదు. ఉన్నప్పటికీ ఏమైనా కొన్ని కార్యక్రమాలు తెలంగాణా ప్రజలకు వ్యతిరేకముగా జరిగితే సరిదిద్దుకోడానికి మనకు శక్తిలేదా. సరిదిద్దుకోలేమా. అంత ప్రమాదకరమైన పరిస్థితా? కలసి వుండలేము అనే భావాలకు రావు ఇవ్వవలసిన అవకాశము ఉన్నదా? అది పరిదిద్దుకొంటూపోతే మనస్సులు చక్కబెట్టుకోవచ్చును. ఏదో కొంతమంది ఒక దుమారంలేపి మనస్సులను విసిగించి, ఇది ఏదో అప్‌సర్జ్ అనే మాట వాడడము ఆశ్చర్యకరముగా ఉన్నది. ఈ రోజునకూడా ఇది ఏమీ అప్‌సర్జ్ కాదు. సామాన్య ప్రజల మనస్సులలో పెట్టి లేవనెత్తడానికి ప్రయత్నము చేసిన అప్‌సర్జ్ తప్ప మరొకటి ఏమీకాదు. మామూలు ప్రజలు వారి బాగును వారు కోరుకొంటున్నారు. శీఘ్రముగా బాగుపడాలని కోరుకొంటున్నారు. వారి రాజకీయాలలో తెలివితక్కువతనముగా ఆలవాలమైపోవాలి తప్ప వేరే విధంగా కాదు. ఇది ఏమీ పొలిటికల్ అప్‌సర్జ్. ఎక్కడ అప్‌సర్జ్. అయితే దానికి అర్థము ఏమిటో నాకు తెలియకుండా ఉన్నది. కొన్ని ఇంటరెస్టులు ఈ రకముగా లేవనెత్తి అనుమానాలు కల్పించి చేసినది కాని ఇంకొకటి ఏమీ కాదని మనవి చేస్తున్నాను.

(శ్రీ కె. రామల్లు (చెన్నూరు):—అప్‌సర్జ్ కాదు. అప్‌సర్జ్ కాదని మాట్లాడితే లాభములేదు. వారు ఏమి చేశారో చెప్పాలి. నెమ్మదిగా ఉండాలని పరిష్కారము చేసుకోవాలని ఒక వైపున మాట్లాడుతున్నారు. కేకలు వేస్తున్నారు.

అప్ సర్జ్ కాదు అని మాట్లాడడము న్యాయము కాదు. ప్రభుత్వమువారు ఏమి చేశారో, ఏమి చేయబోతున్నారో చెప్పాలి.

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—నేనుచేసే విషయాలు చెబుతాను. చెప్పకుండా వుండే విషయమేలేదు. దానికి పెద్ద కలరు కల్పించడము భావ్యము కాదని చెబుతున్నాను. అంతకంటె ఏమీలేదు.

(శ్రీ) కె. రామమల్లు :—కలరు కల్పించబడలేదు. దీని వెనుక ఎవ్వరూ లేరని చెబుతున్నాను.

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—చెప్పవచ్చుననుకోండి. అభిప్రాయాలు భేదముగా ఉండవచ్చు వారి అభిప్రాయాలు అట్లా ఉండవచ్చు. కాదనడము లేదు. పరిష్కార మార్గము ఏ విధంగా అనేది ఆలోచించాలి. దీని సందర్భముగా అనేక చర్చలు జరిగినవి. వ్యవసాయ మంత్రితో చర్చలు జరిగినవి. అక్కడకూడ అనేక మంది చర్చిస్తూనే ఉన్నారు. రీజినల్ కమిటీ వారు దఫాలవారీగా చర్చలు చేస్తూనే ఉన్నారు. సిఫార్సులు చేయడానికి ప్రభుత్వము చేస్తున్నారు. వాటిని ప్రభుత్వము ఎక్కడా అడ్డుకొనడము అనే ప్రశ్న ఉదయించడములేదు. సర్ప్లస్ సెస్ కష్టము. ఇది తమకు తెలియనిదికాదు. ఆల్ పార్టీస్ సమావేశములో కేంద్రం నుంచి అక్కౌంటెంటు జనరల్‌ని తీసికొని వద్దామని అన్నారు. ఆ ప్రకారము లలిత్ గారిని అపాయింట్ చేయడము, వారు లెక్కలు తేల్చి రిపోర్టును ఇవ్వడము జరిగింది. దానిని రీజినల్ కమిటీ వారు పరిశీలించి అట్లా కాదు అని అన్నారు. దాని తరువాత ఢిల్లీలో చర్చలు జరగడము, ప్రధాన మంత్రిగారు పార్లమెంటులో స్టేటుమెంటు చేసినదాని ప్రకారము భార్గవ కమిటీకి నివేదించారు. భార్గవ కమిటీ రిపోర్టు ఈ నెలాఖరుకో, సెప్టెంబరు మొదటి వారములోనో రావచ్చునని ఎక్స్‌పెక్టు చేస్తున్నాము. ఆ రిపోర్టు రాగానే తప్పకుండా ఆలోచించవచ్చును.

(శ్రీ) సి హెచ్. భాస్కేశ్వరరావు (సిరిసిల్ల) :—భార్గవ కమిటీ టెరమ్స్ ఆఫ్ రిఫరెన్సు ఫైనల్ కాలేదుకదా. ఏ రిపోర్టు వస్తుందని, ఎలాంటి ఉపయోగము ఉంటుంది తలవిస్తారా?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—ముందుకే ఒక ఆర్గ్యుమెంటు తయారు చేస్తున్నారన్నమాట. ఆ రిపోర్టును రానివ్వండి. రిపోర్టు వచ్చిన తరువాత ఆ అంశాలు పరిశీలించవచ్చును. ఏమి చెప్పారు, ఏమి చెప్పలేదు అనేది ఆలోచించవచ్చును. దానిలో ఒక టెరమ్ లేదనుకొంటే ఆలోచించవచ్చు. ఎవ్వరూ కాదనడములేదు. ఈ సంవత్సరము జిల్లాకు ఒక కోటి కొప్పున 9 కోట్లు అదనముగా ఇవ్వడము జరిగిందికదా. దానివల్ల మన అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడవుకదా. ఒకవేళ నెల రోజులు ఆలస్యము అయినదనుకొందాము. మే ఆఖరుకో, జూన్ నాటికో వస్తుందని మేముకూడ అనుకొన్నాము.

(శ్రీ) జి. లచ్చన్న :—భార్గవ కమిటి చెప్పేది ఫైనలా? లేక శాసన సభ భావిపీద తుది నిర్ణయము యిచ్చే అవకాశము వుంటుందా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—నేను ఇప్పుడే ఏమీ చెప్పలేను. వారి సిఫార్సులు వచ్చిన తరువాత పరిశీలించవలసిన విషయము. భార్గవా ఎదో చెప్పారనుకోండి. ఏ 80 కోట్లో, 40 కోట్లో, 70 కోట్లో చెప్పింది అనుకోండి ఆ చెప్పిన మొత్తము 4 ప్రణాళికలో, ఇంకా వీలైతే 4 సంవత్సరాలలోనే ఖర్చు పెట్టుకోడానికి అవకాశము ఉంటే ఖర్చు పెట్టుకుందామని అనుకుంటున్నాము. 9 కోట్లు ఆదనముగా ఖర్చు పెట్టడానికి ఉత్తర్వులు జారీ చేయడము జిల్లా పరిషత్తులు, రీజినల్ కమిటీ ఆలోచించి కార్యక్రమము నిర్ణయించడము. వాటిని ప్రభుత్వము అంగీకరించి ఉత్తర్వులు జారీ చేయడము జరిగింది కదా. సంవత్సర ప్రణాళిక మొన్న నివేదించినట్లు 87½ కోట్లు ప్రణాళిక వుంటే 89 కోట్ల 3 లక్షల ప్రణాళిక తెలంగాణా ప్రాంతానికి వుంటుందని చెప్పాను. మొత్తము సంవత్సరము ప్రణాళికలో తెలంగాణాలో 45% అని మనవి చేస్తున్నాను. ఎక్కడ అడ్డు పడింది అంటున్నాను. అభివృద్ధి కార్యక్రమాలు. భార్గవకమిటీ రిపోర్టు ఇదివరకే వచ్చివుంటే బాగుండేది. మే నెలాఖరుకు ఇస్తామని చెప్పివున్నారు. ఆలస్యము చేయాలని ఎవ్వరూ చెప్పలేదే. పదే పదే ఉత్తరాలు వ్రాస్తున్నాము. 4, 5 రోజులు అటో, ఇటో వస్తుందని చెబుతున్నారు. దాన్నిగురించి అంత ప్రమాదకరమైన పరిస్థితి ఏమి వుందని అడుగుతున్నాను. కొన్ని వేల ఉద్యోగాలు నాన్–డొమిసైల్డుకి వచ్చినవి అంటున్నారు. నిజమే. ఇక్కడ మనము అనుకొనడము, దానిని కేంద్రప్రభుత్వానికి సిఫార్సు చేయడము, వారు చట్టము చేయడము జరిగింది. కార్పొరేట్ సెక్టార్సు ఫైనాన్సుడ్ బై గవర్నమెంటు చేర్చాలని చెబితే కేంద్రప్రభుత్వము ఒప్పుకొని చేర్చడము జరిగింది. దురదృష్టవశాత్తు దానిని సుప్రీమ్ కోర్టు కొట్టివేయడము జరిగింది. ఆ సందర్భములో వాంఛూ కమిటీని ఏర్పాటు చేసి రిపోర్టును ఇవ్వాలని అన్నాము. ఆ రిపోర్టును బాగా చదవలేదనుకోండి. ఇక్కడ మనము ఏదైతే చేస్తున్నామో అటువంటి ప్రయత్నాన్నే వాంఛూ కమిటీ సమర్థించినది. ఇక్కడ 2,005 పోస్టులు ఆంధ్రలో 970 యో, 980 యో పోస్టులు క్రియేట్ చేసి డిస్ట్రిక్టు ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజిల ద్వారా ఆ జిల్లాలకు ఎంప్లాయిమెంటు ఆపర్చూనిటీస్ వచ్చేటట్లు చేశాము. దానిలో ఏమీ ఆలస్యము చేయలేదు. జిల్లా పరిషత్తులను ఒక ఏజన్సీగా పెట్టాము. తరువాత కలక్టరులకు ఏజెన్సీ ఇచ్చాము. అది కూడ నిన్న వావిలాలగారు చెప్పారు. అది ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషను సిఫారుసుచేసినది. తరువాత ఎడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్స్ కమిటీ సిఫారుసుచేసినదే మేము సర్వీస్ కమిషను పర్వ్యూ నుంచి తీసేసి కలక్టరు పర్వ్యూలో పెట్టాము. అందులో కొన్ని కంప్లయింట్సు వస్తున్నాయి. అయిదు ఆరు సంవత్సరముల నుంచి ఉన్న వారిని తొలగిస్తున్నారు. వారిని ఏమిచేయాలనేది ఆలోచనలో ఉంది. యీ సందర్భంలో రిజినల్ కమిటీవారుకూడ ఇటువంటి డొమిసైల్డు పరసన్సుకు యీ ఉద్యోగాలు రావడానికి ఏ ఏజన్సీ ఎట్లాగుంటే బాగుంటుందనేది వారుకూడ సిఫార్సు చేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఆ సిఫారుసుకూడ ప్రభుత్వం అంగీకరించడానికి ఏమీ ఆక్షేపణలేదు. ఇప్పుడు డిస్ట్రిక్టు కలక్టరు ఏజన్సీ వద్దు ఇంకొక ఏజన్సీ కావాలన్నా మేము సంసిద్ధమే కాబట్టి సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నిస్తామా లేదా ఏమయినా ఆలశ్యం చేశామా చేయ

కుండా ఉండాలనే ఉద్దేశంతో ఏకామా అనేది మీరు గ్రహించకపోవడం పొరపాటు కాదా. మేము ఏమీ జాప్యం చేయలేదు. ఇంకా శీఘ్రంగా చేయాలనే ఉన్నాం. నాకు వచ్చిన లిస్టు ప్రకారం 4,538 నాన్ డొమిసైల్డు పరసన్సుకు అన్ని కేటగరీసుతోను 1,600 మంది టీచర్లు, 1,800 మెడికల్ పరసన్సు వగైరా తరువాత యల్. డి. సి. లు వగైరాలున్నటువంటిని ఉన్నాయి. ఇంకా 400 ఎక్కువ ఉండవచ్చు. తక్కువ కావచ్చు ఆ ఫిగరును కరక్టు కాదు. ఇంకా 400 ఉన్నా 500 ఉన్నా 1,000 ఉన్నా మనం ఎక్సెప్టు చేయవచ్చు. పెద్ద విశేషంలేదు. కాని ఉన్న ప్రాబ్లం ఏమంటే డొమిసైల్డు పరసన్సుకు రావలసిన ఉద్యోగం నాన్ డొమిసైల్డు పరసన్సుకు వస్తే దానిని డొమిసైల్డు పరసన్సు ద్వారా మనం ఫిలప్ చేసేదానికి మనం తీసుకోవలసిన చర్య అని మనవిచేస్తున్నాను. పోతే ప్లాన్ ఇంప్లిమెంటేషను కమిటీ అట్లాగుంచండి. పై పవర్ కమిటీ అని నా ఆధ్యక్షతన పెట్టారు. అప్పుడున్న తెలంగాణా మినిస్టరుగాని, ప్లానింగు కమిటీ మెంబరుగాని రిజినల్ కమిటీ చయిర్మనుగాని ఆ కమిటీ సమావేశమయి నిర్ణయాలు చేయడం జరిగింది. అదిసింగా తెలంగాణా అభివృద్ధికి కేటాయించాలని చెప్పడం జరిగింది. ఏ యే రంగాలలో ఖరిగేషనులోగాని, ఎలక్ట్రిసిటీలో గాని సాయిల్ కన్జర్వేషనులోగాని కమ్యునికేషనులలోగాని ఇటువంటి నాలుగయిదు రంగాలలోఎక్కువ పెంచించి సాధించాలని ఆ కమిటీకూడ నిర్ణయించడం జరిగింది. పోచంపాడుకు ప్రత్యేకంగా దానిగ్యవలసినడబ్బును మా ప్లానులోనుంచికాకుండా సెపరేట్ డిప్లాను సహాయం చేయాలని కేంద్రానికి ఆకమిటీ ద్వారా మేము శిఫారసు చేయడంజరిగింది. బహుశ అక్టోబరునెలలో గాని మన ప్లాను ఫైనలైజు కాదు. మన ప్లాను ఫైనలైజు అయిన తరువాత మనం ఏ విధంగా కేటాయించుకోవాలో ఇదివరకు చెప్పినమాటల ప్రకారం తు. చ తప్పకుండా తెలంగాణా సర్ప్లసిస్‌ను దానికి ఇమిడిపోయేట్లు చేసుకోవచ్చని నేను ఇదివరకే వాగ్దానం చేశాను, మళ్ళీ ఇప్పుడు చెబుతున్నాను అందులో భిన్నాభిప్రాయం లేదు. కొంత ఇంటిగ్రేషను విషయంలో జాప్యం జరిగిందనుకోండి. కేంద్రప్రభుత్వంలో ఉన్న కమిటీవారు వచ్చినారు, చూచినారు వారికి ఇంటర్వ్యూస్ ఇచ్చినారు. వారు మళ్ళీ వచ్చేదిలేదు. వారి తీర్పులు 102 కేసెస్‌లో వచ్చాయి. మిగిలినవి శీఘ్రంగా పంపించమని ఇక్కడి ఎడిషనల్ చీఫ్ శక్రటరీ ద్వారా రెండుమూడు ఉత్తరాలు వ్రాయించాము. మేము ఎక్స్‌పెక్టు చేస్తున్నాము 15 రోజులలో రావచ్చని. ఆ ఇంటిగ్రేషను లిస్టు ఫైనలైజ్ అయి వస్తే బాగుంటుంది. స్టేట్ ఎడ్వయిజరీ కమిటీ కూడ 600-800 కేసెస్ ఫైనలైజ్ చేశారు. ఇంకొక 1,000 పైచిలుకు ఉన్నప్పుడు ఇక్కడున్న స్టేట్ ఎడ్వయిజరీ కమిటీవారిని పిలిపించి అయ్యా దయచేసి 15 రోజులలో నయినా శీఘ్రంగా పూర్తిచేస్తే ఆ కర్మకాండ తేలిపోతుందని వారిని పెచ్చరించడం జరిగింది. మొన్న 18 వ తేదీనుంచి వారు వరుసగా కూర్చుంటున్నారు. అదికూడ ఫైనలైజ్ అవుతుంది. మరి యీ విషయంలో ప్రభుత్వం చేయవలసిన దానిలో ఎక్కడ లోటుచేసిందని అడుగుతున్నాను. యీ మధ్య తెలంగాణా రిజినల్ కమిటీ స్నేహితులు మాట్లాడుకుని ఏదయినా ఒక కమిటీని అంటే ఈ సెంట్రల్ ఎడ్వయిజరీ కమిటీ, స్టేట్ ఎడ్వయిజరీ కమిటీల పర్వ్యూలో లేనటు

వంటివి, ఏవయినా తీర్పులు ఇస్తే ప్రభుత్వం అమలుజరపనటువంటివిగాని లేక బెనిఫిషియల్ స్కీల్ ఆఫ్ పే లేక ఇంక్రిమెంటు నాన్ గెజిటెడ్ సర్వీసెస్‌కు సంబంధించినవి అటువంటివాటికి ప్రత్యేకంగా చూడాలని ఒక కమిటీ వేయమని వారి సిఫార్సు– అది నాకు అందలేదు. ఆ సిఫార్సు కూడ చూచే ప్రయత్నంలో ఉన్నాము. ఆ సిఫార్సు తప్పకుండా అంగీకరించడానికి సిద్ధంగా ఉన్నాను. ఎందుకంటె ఇంటెగ్రెషను యస్. ఆర్. ఆక్టును అనుసరించి జరగాలి. దానిలో ఎవరూ ఇంటర్ ఫియరు అవడానికి వీలులేదు. అదికూడ నేను రీజినల్ కమిటి ఛైర్మనుతో చర్చించాను. నిన్న కూడ చర్చించాను. రీజినల్ కమిటీవారి కిష్టమయితే ఆ కమిటీని కూడ వేసి ఒక వెలలోనో రెండు వెలలలోనో ఆది కూడ చూడమని చెప్పవచ్చు. నేను ఈ మాటలు చెప్పడం ఎందుకంటే ఏ విషయంలో ఈ ప్రభుత్వం జాప్యం చేసింది. యే విషయంలో అన్యాయాన్ని సరిదిద్దడానికి వ్యతిరేకంగా ప్రయత్నించింది అనేది ఆలోచించవద్దా? ఏదయినా ఆలస్యం జరిగినా అది మా ఆలస్యం కాదని చెబుతున్నాను. అది కేంద్ర ప్రభుత్వములో ఒక జడ్జిగారు ఇంగ్లండు పోయినందువలనగాని ఇతర కారణాల వలనగాని ఆలస్యం జరిగితే జరగవచ్చు. యీ ప్రభుత్వానికి సంబంధించినంత వరకూ ఏ విషయంలో న్యాయం అయితే అంగీకరించడానికి వ్యతిరేకంగా ఉంది యీ ప్రభుత్వం అని అడుగుతున్నాను.

(శ్రీ) కె. రాజమల్లు :— ఏ విషయంలో జాప్యం జరిగిందని వారి ప్రశ్న. లలిత్ రిపోర్టు వచ్చినప్పుడు సర్ ప్లస్ అనౌన్స్ చేయమంటే చేయకుండా వేరే ఇంకొక కమిటీకి రిఫర్ చేశారు. తరువాత సర్వీసెస్ గురించి నిర్ణయం తీసుకుని మరొక సబ్ కమిటీకి రిఫర్ చేశారు. యీ మాదిరిగా ప్రతి ఇస్యు కూడ పోస్టుపోన్ చేస్తుంటే నిర్ణయాలకు అవకాశమెక్కడిచ్చారు?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :— ఎంత పొరపాటు పడుతున్నారు. నేను లలిత్ రిపోర్టు వచ్చిన తరువాత రీజినల్ కమిటీవారిని భంగపోయి అడిగాను. అయ్యా మీరు ఒప్పుకోండి. మనం సెటిల్ చేసుకుందాం, వెంటనే శాసన సభ కూడ ముదర్శి వేయడానికి సిద్ధంగా ఉంటుంది అని కోరితే దానిని రీజినల్ కమిటీలో పెట్టి అట్లాగా చేసి ఇట్లాగ చేసి వాదనలోకి తెచ్చారు. నేను ఎప్పుడయినా వద్దన్నానా? అసలు లలిత్‌ను మనం వేసింది దేనికి.

(శ్రీ) సి. హెచ్. రాజేశ్వరరావు :— తమించండి. ఏ విషయంలో జాప్యం చేశామని అడిగే ముఖ్యమంత్రిని ఒకప్రశ్న అడుగుతాను. ఏది పరిష్కరించారండి, ఎంతవరకు చేశారండి? అలాగచేస్తే ఇంత దౌర్భాగ్య స్థితి వచ్చేదా?

(శ్రీ) కె. రాజమల్లు :— రీజినల్ కమిటీలో పెట్టి ఏమేమో చేశారని అంటున్నారు. I request him not to mislead the House.

Sri K. Brahmananda Reddy :— I am not misleading the House at all.

(శ్రీ) సి. హెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా! మనవి చేస్తాను. లలిత్ రిపోర్టును రీజినల్ కమిటీ పూర్తిగా పరిశీలించి మీకు రిపోర్టు ఇచ్చిందా? అయితే

ఆ రిపోర్టు అంగీకరించలేదు, రీజినల్ కమిటీ నిర్ణయాలకు రాలేదనే కారణాల వలన ఇంకా వాలంటరీగా యూనిలేటరల్‌గా ప్రభుత్వం చర్యలు తీసుకోనక్కర లేదా?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :— లలిత్ రిపోర్టు ఏక్సెప్టు చేయమంటే ఏక్సెప్టు చేయకపోతిరి. తరువాత మీరు వాదన పెట్టారు. ఏదో 107 కోట్ల రూపాయలు ఒప్పుకోమని వ్రాశారు. అది వచ్చేలోపే మనకి యీ భార్గవా కమిటీ నియామకం అయింది. భార్గవా కమిటీని పార్లమెంటులో ప్రయిమినిస్టరుగారు అనౌన్స్ చేశారు. అందుకు లలిత్ రిపోర్టును ఏక్సెప్టు చేయలేదని ప్రభుత్వం భారం పెట్టడం అన్యాయం.

(శ్రీ) ఎన్. రాఘవరెడ్డి :— లలిత్ రిపోర్టు ఆ రిపోర్టు ఈ రిపోర్టు అని లెక్కలలోపడి సతమతమయే కంటే ఈ తెలంగాణా బేక్‌వర్డ్‌నెస్ తొలగించడానికి ఫలానా పథకం వేస్తున్నామని ప్రకటిస్తే ఈ సమస్య లేకుండా పోయేది.

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :— మొదటే అట్లాగనుకుంటే ఈ ఇబ్బందే లేదు. మనకు లలితలూ అవసరం లేదు, భార్గవాలు అవసరం లేదు.

(శ్రీ) జి. లచ్చన్న :— భార్గవా కమిటీ అంటున్నారు. లలిత్ కమిటీకి ఆల్ పార్టీ మీటింగు పెట్టి ఏవో సంతకాలు పెట్టించి తతంగం అంతా అయింది. దానివలన లలిత్ రిపోర్టు వచ్చింది. లలిత్ కమిటీ రిపోర్టు రీజినల్ కమిటీ అంగీకరించనప్పుడు రీజినల్ కమిటీ సూచన ముఖ్యమంత్రిగారికి అంగీకారంగా లేనప్పుడు శాసన సభ ముందు పెట్టాలి. ఏ అధికారంతో కేంద్రప్రభుత్వం ఒక కమిటిని వేయడానికి అవకాశం కల్పించారు, శాసన సభను ఇగ్నోరు చేసి?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :— శాసనసభను ఇగ్నోరు చేసే ప్రశ్నే లేదు.

(శ్రీ) జి. లచ్చన్న :— ఉభయులమధ్య తగాదా వస్తే అంత్య పరిష్కారం చేసేది శాసనసభ. ఆ శాసనసభను కన్‌సల్టు చేయకుండా ప్రధానమంత్రిగాని మరొకరుగాని ఏ అధికారంతో మరొక కమిటీని వేశారు.

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :— శాసనసభకు ఏమి చేయడానికయినా ఎప్పుడూ అధికారముంది. అది వేరే విషయం. పాయింటు ఏమంటే యీ తగాదావిషయం పార్లమెంటులోకూడ వచ్చింది. పార్లమెంటులోకూడ వాదోపవాదాలు జరిగాయి, ఉపన్యాసాలు జరిగాయి. అన్ని పార్టీలవారూ మాట్లాడారు. దానిపై ప్రయిం మినిస్టరుగారు స్టేట్‌మెంటు యిచ్చారు.

(శ్రీ) జి. లచ్చన్న :— శాసనసభ అభిప్రాయం తీసుకోకుండా ప్రయిం మినిస్టరు ఔక్యం కలిగించుకొనడం శాసనసభను అగౌరవపరచడం తప్ప మరొకటి కాదు. పార్లమెంటులో ఎవరో చర్చించారుకాబట్టి ప్రయిం మినిస్టరుగారు వేశారు దానిని నేను శిరసావహిస్తాను అని చెబుతున్నారుగాని శాసనసభను పూర్తిగా మీరు నిర్లక్ష్యం చేశారని చెప్పక తప్పదు.

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :— శాసనసభను ఎవరూ నిర్లక్ష్యం చేయలేదండి. ఎవరికీ చేయాలని కోరిక లేదు. భార్గవా కమిటీ సిఫారసు వచ్చిన తరువాత,

శాసనసభకు అధికారం ఉన్నది, లేదని నేను అనడంలేదు. మీరు చేయండి. నేను వద్దన్నానా. నేను ఎప్పుడూ అడ్డుకాను.

(శ్రీ) సి. వి. కె రావు :—అటువంటి విషయాలు పెట్టాలని అనుకొన్నప్పుడు, శాసనసభముందు ఎందుకు ప్రవేశపెట్టలేదని అడుగుతున్నాను.

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—నేను అది శాసనసభముందు పెట్టే సందర్భం లేదు అంటున్నాను.

(శ్రీ) సి. వి. కె. రావు :—ఇందిరాగాంధీ సలహా తీసుకోవలసిన అవసరం ఎందుకు వచ్చింది ? Supreme body ఇదేకదా !

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :— No, Sir. Supreme body ఇదే అయిపోతే, అసలు యిక్కడికంటె ఎక్కువ చర్చలు పార్లమెంటులో జరిగినాయి.

(శ్రీ) జి. లచ్చన్న :—అసలు మీరు అవకాశాలు ఎప్పుడు ఇచ్చారండి.

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—అవకాశాలు యిచ్చేటటువంటి సందర్భం కలిగితేకదా ; Regional Committee దగ్గరనుంచి వచ్చినతరువాత, ప్రభుత్వము దానిపైన నిర్ణయము చేసి అవసరం పడ్తే శాసనసభకు రావాలి లేకపోతే రావలసినటువంటి పని లేదు. అసలు ఎప్పుడూ ఈ విషయం శాసనసభలో రాలేదు.

(శ్రీ) జి. లచ్చన్న :—Regional Committee, ప్రభుత్వము అంగీకారానికి రానటువంటి సమస్య, శాసనసభయొక్క సలహా తీసుకోకుండా కేంద్ర ప్రభుత్వాన్ని కోరడంగాని, కేంద్రప్రభుత్వము జోక్యము కల్పించుకోవడంగాని శాసనసభను అగౌరవపరచడం అని మనవిచేస్తున్నాను.

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—అసలు లలిత్ రిపోర్టు శాసనసభ ముందు పెట్టవలసిన అవసరంకూడా లేదు. అసలు శాసనసభకు ముందే నేను తీసుకు వచ్చాను. శాసనసభను నేను గౌరవించాను అంటున్నాను. లలిత్ రిపోర్టును నేను తీసుకువచ్చి యిక్కడ చదవవలసిన అవసరంకూడా లేదు. అయినప్పటికి, గౌరవసభ్యులందరికి తెలియజేయాలనేటటువంటి సందర్భంలో నేను....

(శ్రీ) జి. లచ్చన్న :—లలిత్ రిపోర్టును శాసనసభ ముందు చూచే హక్కు లేదంటారా ? అది మీరు దయదలచి ఇచ్చారా ? మీ దయ ధర్మాలమీద వచ్చింది అంటారా ?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—లేదండి. నేను చెప్పేది ఒకటి, వారు చెప్పేది ఒకటి.

(శ్రీ) జి. లచ్చన్న :—శాసనసభకు హక్కు లేదని, దయదలచి యిచ్చామనే కదా సెలవిస్తున్నారు.

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—లలిత్ రిపోర్టును నేను ముందే తీసుకువచ్చి శాసనసభలో తీసుకురావలసిన పని లేదని అంటున్నాను. అప్పుడు లేదు. ప్రభుత్వము చూచుకోవచ్చు, ఆలోచించుకోవచ్చు, నిర్ణయాలు చేసుకోవచ్చు,

చేసికొనినతరువాత శాసనసభ దగ్గరకు రావచ్చు. నిర్ణయాలు చేసేముందు శాసన సభ దగ్గరకు రావచ్చు. అసలు రిపోర్టు ఇక్కడికి తీసుకువచ్చి దానిని చదవవలసిన అవసరం లేదు. అంటున్నాను.

(శ్రీ) సి. వి. కె. రావు :—శాసనసభ ముందు పెట్టడానికి మీకు యిష్టం ఉండదన్నమాట. అంతేకదా.

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—ఎవరన్నారు.

(శ్రీ) సి. వి. కె. రావు :—మీరు యిప్పుడు అంటున్నారుకదా !

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—నేను ఏమీ అనలేదు.

(శ్రీ) సి. వి. కె. రావు :— ఈ ఆంధ్ర ప్రదేశ్‌లో తెలంగాణా గురించి గందరగోళం జరిగేటప్పుడు, దాని మీద ఒక లలిత్ కమిటీ report వచ్చినప్పుడు, అది మీ దయా దాక్షిణ్యం మీద పెట్టామని అంటున్నారు. ఇష్టంవచ్చినట్లు executive action వల్లనే మీరు ఎప్పుడో తెల్చినప్పుడు పెట్టవచ్చునని అంటున్నారు అందుచేతనే గొడవ వచ్చిందని నేను అంటున్నాను అండి.

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :— మీరు ఏమైన అనవచ్చు. అసలు నేను చెప్పింది ఏమిటంటే, నేను ఇక్కడికి తీసుకువచ్చి చెప్పనలసిన అవసరం లేదు అని లలిత్ రిపోర్టు ప్రభుత్వము చూడవచ్చు, చూచిన తరువాత సంప్రదించవచ్చు, దాని నిర్ణయాలుచేసే ముందు గాని, నిర్ణయాలు చేసిన తరువాత గాని శాసనసభ ముందుకు రావచ్చు అని నేను మనవిచేస్తున్నాను.

(శ్రీ) సి. వి. కె. రావు :— మేము direct చేశాము.

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :— మీరేమీ direct చేయలేదు.

(శ్రీ) సి. వి. కె. రావు :— స్పీకర్ గారు direct చేశారు. అప్పుడు తమరు పెట్టారు.

శ్రీ పి. సుబ్బయ్య :—ఆరోజున్న పరిస్థితులలో అది warranted కాదంటారా? It was warranted. You were forced to lay the Kumar Lalit Report. Government has always the power to considdr not only this report but any other report and then come to conclusions. But in this case, the situation warranted to place it before the Assembly, and, therefore, you placed and you had to place. But you now say that it need not have been placed and there was no necessity to place it.

Sri K. Brahmananda Reddy :— At that particular time.

Sri P. Subbayya :— It was warranted to be placed before the House.

Sri K. Brahmahanda Reddy :— At that particular point of time, whether it was warranted or not, there was no necessity for the Government to bring it here. The Government, after considering the report and after taking a decision, or before taking a decision, could have come to the Assembly.

(శ్రీ) పి. సుబ్బయ్య :—సమస్య అలా కాదు. అప్పుడు గనుక వారు పెట్టకుండాపోతే, మనకు ఉన్నటువంటి అనుమానాలు అంతా ఇంతా కాదు. అనుమానాలను దాటుకోడానికి మనము పెట్టినాము. అదీ అసలు point.

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—మంచిది. ఎట్లయితేనేమి, పెట్టడం జరిగింది కదా. దానివలన శాసన సభకు గౌరవం జరిగిందే గాని అగౌరవము జరుగలేదు కదా !

(శ్రీ) జి. లచ్చన్న :—నేను చెప్పిన point వేరు. మీరు లలిత్ కమిటీ రిపోర్టు మీద రీజినల్ కమిటీవారికి పంపినటువంటి దానిని ఆ figureను ప్రభుత్వము అంగీకరించక పోయినప్పుడు శాసనసభను consult చేసుకుండా భార్గవ కమిటీని కోరడం గాని, వేయడంగాని శాసనసభకు అగౌరవము అంటాను.

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—మేము ఎప్పుడు కూడా Central Government దగ్గరకుపోయి మీరు భార్గవ కమిటీని వేయండి లేక ఇంకొకటి వేయండి అని మేము కోరడం లేదు. పార్లమెంటులో ఈ చర్చ వచ్చిన సందర్భంగా అనేక పార్టీలు, పార్లమెంటులో ఉన్న పార్టీలు అన్నీ కూడా మీరు ఒక Supreme Court Judgeనో, High Court Judgeనో, పెసి ఈ కర్మకాండ తేల్చవలసిందని అక్కడ పార్లమెంటు floor మీద వచ్చినటువంటి request కు అనుగుణముగా Prime Minister చెప్పింది తప్ప మేము ఎప్పుడూ కేంద్ర ప్రభుత్వాన్ని మీరు భార్గవ కమిటీని వేయమని మేము ఎప్పుడూ సిఫార్సు చేయలేదు. నేను ఎప్పుడూ కోరలేదు.

(శ్రీ) జి. లచ్చన్న :—వారు వేసిన దానిని మీరు అంగీకరించారా లేదా ?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—అవును, అంగీకరించాము.

(శ్రీ) జి. లచ్చన్న :—మా శాసనసభ శాలూకున్న హక్కుకు నేనువారిని సంప్రతిస్తాను, మీరు తొందరపడకండి అని చెప్పవలసిన duty తమకు ఉన్నదని.

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—ఆ duty లేదు. ఆ duty కూడా అంత మంచిదికాదు. తెలంగాణా development కు గాని, ఈ సందర్భంగా గాని కేంద్ర ప్రభుత్వం వాళ్లు దీనిలో ఇరుక్కోవడం మంచిదనేటటువంటి అభిప్రాయం మాకు ఉన్నది. ఎందుకంటె, తెలంగాణా అభివృద్ధి కావాలన్నా, ఇంకొకటి అభివృద్ధి కావాలన్నా వాళ్లయొక్క సహాయ సంపత్తి, వాళ్ల సానుభూతి మనకు అవసరం. కనుక, వాళ్లు దాంట్లో ఇరుక్కోవడం చాలా మంచిది. వాళ్ళ అధికారులు గాని, Planning Commission వారు గాని, Central Government అధికారులు ఈ అనేటటువంటి Committeeలలో వాళ్లు ఇరుక్కోవడం మన రాష్ట్రానికి మేలు అని అనుకొంటున్నాను. ఈ రోజుకూ అనుకొంటున్నాను. నేను ఏమీ చింతించడం లేదు. అది ఉండి తీరాలి. అది ఉన్నప్పుడే మనము ఏదైనా వచ్చి చెప్పుకొని ఇంకా ఏదైనా అదనంగా సహాయం పొందడానికి, తద్వారా అభివృద్ధి ఎక్కువ సాధించడానికి అవకాశం ఉంటుందితప్ప ఇంకొక విధంగా కాదు. అందుకని నేను మనవి చేసేది, ఈ ప్రభుత్వానికి సంబంధించినంత వరకు, ఏ విషయంలో

కూడాను మాకు శక్తి ఉన్నంతవరకు, సాధ్యము చేసిగాని, చేయాలనే పట్టుదలతో సుస్థిరత్వముగాని లేదు అని నేను గత పూర్వానుభవముగా 4 సార్లు మనవి చేస్తున్నాను. ఇదేదో మాటలకోరకు చెప్పుకున్నాము అనే భావము మీరెవరూ పెట్టుకోకూడదని ఖచ్చితంగా మనవి చేస్తున్నాను. ఇప్పుడు Regional Committee కొన్ని విషయాలు ఆలోచిస్తుంది. అవి కూడా ప్రభుత్వము దగ్గరకు వచ్చినప్పుడు తప్పకుండా సలుగురు మంత్రులు sympathetic గా ఆలోచిస్తాము. దీనిని ఏదో పేరు పేరుగా ఆలోచించాలని పట్టుదల ఎవరికీ లేదు. ఈ సమస్య పరిష్కారం చేస్తాము అనేటటువంటి ఉద్దేశంతో ఆలోచించడమేతప్ప ఇంకొక విధంగా ఏమీ లేదు. నేను ప్రభుత్వము తరపున మీ అందరికీ మనవి చేస్తున్నాను. దయచేసి అపోహలు పెట్టుకోవద్దు. ఎప్పటికీ కొంతవ్యత్యాసం ఉంటుంది. Direct గా కలిగిన నష్టమునంతా, మనుషులకు, స్త్రీ మరణము కలిగినటువంటి ఎంతో ఖరీదుగా ఉన్నది. దానిని repair చేసుకోవలసిన అవసరం ఉన్నది. దీని సంబంధంగా మన మందరం దయచేసి ఆలోచించాలి కనుక angularities ఉన్నా, ఎబిలిటీ ఉన్నా, ప్రభుత్వానికి ఉన్న గౌరవ సభ్యులకు ఉన్నప్పటికీ వానిని round of చేసుకొని సమగ్రంగా దీనిపైనపరిష్కారంయదిచింది అనేటటువంటి ప్రతిష్టలు ఈ శాసనసభకు, ఆంధ్రప్రదేశ్ లో మనకు అందరి ప్రభానీకానికి దక్కాలని నేను కోరుతున్నాను. ఆ విధంగా ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగలము తప్ప ఇంకొక విధంగా కాదు. ఈ ఇంకొక విధంగా అసాధ్యమైన మాట, పదే పదే ఖచ్చితంగా కొన్ని ప్రయోజనాలు రాజకీయ ప్రయోజనాలు రావచ్చు, కొంతమంది అధికారులకు రావచ్చు, ఇతరులకు రావచ్చు, కాని అవి శాశ్వతమైనటువంటివి కావు. మన సమైక్యతలోనే, సమగ్రమైన రాష్ట్రంలోనే మనకు శీఘ్రము అభివృద్ధి ఉంటుంది. దయచేసి ఆ విధంగా అనుకోవలసిందని నేను పదే పదే అందరి స్నేహితులకు కూడా చెప్పుతున్నాను. బ్యాక్ వర్డ్ క్లాసెస్ కమీషన్ సంగతి, హరిజనుల సంగతి ఎత్తినారు. నేను దానినిగురించి పెద్దగా చెప్పవలసిన పనిలేదు. కమీషన్ వేశాము. దాని రిపోర్టు జూన్ నాటికే వస్తుందనుకొన్నాము. మనకున్న యీ ఆందోళనదృష్ట్యా వారు 9,10 జిల్లాలే టూర్ చేశారు. ఇంకా 10 జిల్లాలు టూర్ చేయవలసివున్నది. అందువలన యీ ఆలస్యం అయినది. హరిజన షెడ్యూల్డ్ విషయంకూడా --వారి యొక్క రిజర్వేషను కావడం జరిగింది. మనం అందరకు ఇంచుమించు 4,5 లక్షల ఇళ్లు ఇస్తుంటే, యీ సంవత్సరం కోటి రూపాయలు ఖర్చుపెట్టడం జరిగింది. దానికోసం ఒక చిన్న కమిటీవేసి ఏ ఏ అంశాలకు ఖర్చుపెట్టాలనేటందుకు నిర్ణయం జరిగింది. దాని ప్రకారం అమలు జరుగుతుందని నేను మనవిచేస్తున్నాను. గత సంవత్సరం విపరీతమైన డ్రాట్, పెద్ద సైక్లోన్, చిన్న సైక్లోన్, యీ యంత్రాంగమునవలన రాష్ట్రంలో ఉన్న ఉత్పత్తికి దెబ్బతగిలింది. మన డెవలప్ మెంటుకు దెబ్బతగిలింది. మనస్సుకు, హృదయాలకు జరిగినగాయాలే కాకుండా, వీటన్నింటిని రిపేర్ చేసుకోవాలనుకొన్నప్పుడు మనమందరం నిర్మాణాత్మకంగా ఆలోచించాలి. అదే నేను కోరేది. దానిలో ఏదైనా వొడిదుడుకులు అంటే అవి మనం సరిదిద్దుకోవటానికి అవకాశంఉన్నది. అది చేసుకొని, మనమందరం ప్రజలలో విశ్వాసం కల్పించుకొని అభివృద్ధికి కుంటుపడకుండాపాగినపుడు మనం అనేకమంది ప్రజలకు సాయం చేసినవారము అవుతాము. మన ఎగ్రికల్చర్ డెవలప్ మెంటు,

ఇండస్ట్రియల్ డెవలపుమెంటు జరగాలి. చాలా సంతోషమైన మాటనేను వ్యక్తపరచటానికి సంతోషపడుతున్నాను. నాకు—రాత్రి పి.టి.ఐ.లో న్యూస్ వచ్చింది. కోల్ బేస్డ్ ఫర్టిలైజర్ ఫ్యాక్టరీ ఎదో తమిళనాడులోనో, మధ్యప్రదేశ్‌లోనో మైసూరులోనో పెడుతున్నారనే మాట వస్తే—అది ఎంతటి తప్పుడు రిపోర్టు. ఎంత ప్రమాదంగా వచ్చింది అని నాకు ఆందోళన కలిగింది ఈ ఉదయం మళ్లీ త్రిగుణసేన్‌గారితో, సెక్రటరీ—పెట్రోలియమ్ అండ్ కెమికల్స్ వారితో కూడ మాట్లాడాను. అది రామగుండానికి ఇవ్వటానికి నిర్ణయం చేసినందుకు—అదిచాలా సంతోషమైన మాట. ఇది తెలంగాణా ప్రాంతానికి చాలా ముఖ్యమైన ప్రాజెక్టు. మనం విశాఖపట్నం స్టీల్ ప్లాంటుకు ఎంత ప్రాధాన్యం ఇచ్చామో, రామగుండంలో కోల్ బేస్డ్ ఫర్టిలైజర్ ఫ్యాక్టరీకికూడ అంత ప్రాధాన్యత ఇచ్చాము. అది 50,60 కోట్లు పెట్టుబడి కలిగిన ప్రాజెక్టు. నిన్న కేంద్రప్రభుత్వం రామగుండం, మధ్యప్రదేశ్‌లో ఇంకోటి నిర్ణయం చేసినందుకు చాలా సంతోషమైన మాట. ఆ విధంగా మన శక్తిని అందరి శక్తినిగలిసి ఉన్నటువంటి శక్తిని ఉపయోగించుకొని ఇంకా అటువంటివి ఏవైనా రెండుమూడు తెప్పించుకొని—కొంచెం ఎక్కువ ఇండస్ట్రీస్‌కూడ అభివృద్ధి జరిగితే ఎంతో శీఘ్రంగా యీ రాష్ట్రం అన్ని రంగాలకు కూడ బాగుపడటానికి అవకాశం ఉంటుంది. ఎంత పెట్టబడి పెట్టినారు అనిచేను స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ వారినికూడ అడిగాను. చాలా బాగా పెట్టుబడి పెట్టినట్లు తెలుస్తున్నది. లేపు ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు వచ్చినప్పుడు—మరి బ్యాంకులు ఏ ప్రాంతంలో ఎన్ని కోట్లు రూ. పెట్టుబడి పెట్టినారు, స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఎంతవరకు చేసింది. మన ఎగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఎంతవరకు చేసింది, పెద్ద ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఎంతవరకు చేసింది—అనే వివరాలు ఇవ్వటానికి అవకాశం ఉన్నందున, నేను స్టేటుబ్యాంకు ఆఫ్ హైదరాబాద్‌ను కనుక్కొన్నాను. ఒక్క స్టేటుబ్యాంకు ఆఫ్ హైదరాబాద్‌లోనే — తెలంగాణా ఏరియాలో 88.45 కోట్లు వారు లోన్స్ వగైరా ఎగ్రికల్చర్‌కు, ఇండస్ట్రీయల్ డెవలపు మెంటుకు సహాయం చేశారంటే చాలా సంతోషమైన మాట. ఈ మాదిరిగా యీ బ్యాంకుల్నియేకానివ్వండి, నేషనలైజ్ చేయకానివ్వండి, యీ నేషనలైజేషను వచ్చిన తరువాత, అనవసరంగా చిన్న ప్రజలవేటు సెక్టారులోకి వెందిన ఫార్మర్స్, చిన్న ఇండస్ట్రీయలిస్టులకు ఎక్కువ సహాయం జరుగుతుందని ఆశిస్తున్నాము. సహాయం జరుగుతుందనే—నేషనలైజేషన్ ఆఫ్ బ్యాంక్స్‌ను మనం సమర్థించాము. అందువల్ల రూ.ని కోట్ల రు.లు మన ఎగ్రికల్చర్ సెక్టారులో, చిన్న రైతులకు సహాయం చేయటానికి అవకాశం దొరుకుతుంది. ఉత్పత్తి పెంచటానికి అవకాశం దొరుకుతుంది. స్మాల్ ఇండస్ట్రీస్ డెవలపుమెంటుగాని, బిగ్ ఇండస్ట్రీస్ ఎగ్రికల్చరల్ డెవలపుమెంటుగాని, కోపరేటివ్ బ్యాంక్స్‌ను ఇంకా ఎక్కువ సమర్థనీయంగా పనిచేసేటటువంటి విధంగాగాని—మనం సామాన్య ప్రజలకు సర్వ్ చేయగలుగుతామే తప్ప, మనం ఇంకో విధంగా—అనవసరంగా కాలం వృధా చేస్తే నిష్ప్రయోజనం అవుతుందని మనవిచేస్తూ మీరు దయచేసి ఈ ఎడ్రస్‌ను ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ జి. లచ్చన్న:—మద్యపాన నిషేధంగురించి. రాయలసీమగురించి చెప్పలేదు.

శ్రీ అహమ్మద్ హుస్సేన్:—ఉర్దూ విషయం చెప్పలేదు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—ఉర్దూ విషయం—మనం ఈ రాష్ట్రానికి సంబంధించి నంతవరకు 58—59 వ సంవత్సరంలోనే సెకండ్ లాంగ్వేజ్‌గా ఈ రాష్ట్రంలో ఉర్దూ ఉన్నదని చెప్పటమేకాదు; చట్టంకూడా చేశాము. మన చట్టాన్ని అను సరించాలని దేశంలోని ఆన్ని రాష్ట్రాలు తహతహ లాడుతున్నవి. ఈ మధ్యనే ఎడ్యుకేషన్ మినిస్టరుగారు ఉర్దూ మీడియమ్‌తో కొన్ని జూనియర్ కాలేజెస్ ఓపెన్ చేస్తున్న సంగతి మీకు తెలియందికాదు. ప్రత్యేకం ఉర్దూ మీడియమ్ ఉన్నటువంటివి ఉన్నవి. ఇతరచోట్ల సఫిసియంట్ నెంబరు ఉంటే, ఉర్దూమీడి యమ్‌కు ఇచ్చే అవకాశాలు కల్పిస్తున్నారు. ఉర్దూభాషకు ప్రోత్సాహం కల్పించ టంలో ఈ ప్రభుత్వం ఏ మాత్రం వెనుకాడదు. ఈ రాష్ట్రానికి సంబంధించినంత వరకు భారతదేశంలో అన్ని భాషలు పెంపొందాలని అనుకొంటున్నాము. అసలు మేము భాధపడుతున్నాము. తెలుగు భాష ఈ 14 సం నుండి ఈ రాష్ట్రంలో బాగా శీఘ్రంగా పెరిగినట్లయితే తాలూకా స్థాయికి పోయినట్లయితే ఇటువంటి ప్రమాదాలు కూడ వచ్చే అవకాశం లేదనే భావం నాకు ఉంది. ఇప్పటికైనా తగిన శ్రద్ధ తీసుకొని దానిని ప్రోత్సాహించటానికి ఎడ్యుకేషను మినిస్ట్రీ తంటాలు పడుతున్నదని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. లచ్చన్న:—ప్రొహిబిషన్ గురించి ఏమి చెబుతారు?

మిస్టర్ స్పీకర్:—రేపు డిమాండ్సు రాబోతున్నాయి; బడ్జెట్ డిస్కు షన్స్ రాబోతున్నాయికదా.

Sri G. Sivaiah:--In the Governor's Address, there was no reference to the drought conditions in Rayalaseema. There are about 17 lakhs of people who are suffering like anything in that area. For this Government, there is no plan, there is no thought, nor interest to solve the problems. There was a big conference at Produtoor where we have discussed the details. We have been representing to the Government. But this Government has no courtesy to say a word about Rayalaseema in the Governor's address. You allow us to suffer due to chronic famine.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—డబ్బు ఇవ్వనివాడు ముందుబస్సు ఎక్కువాడు మీరు ఏమో రాయలసీమకోసం కృషిచేస్తున్నట్లు, మేము చేయనట్లు.

శ్రీ జి. లచ్చన్న :—శివయ్యగారు డబ్బు ఇవ్వకుండా బస్సు ఎక్కుతున్నారు అంటారు?

(Some Hon.Members stood up)

Mr. Speaker—Mr. Sivayya has raised one point and I am asking the Chief Minster to reply.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—దీనికే కాగ్నిక్ ఫేమిన్, కాగ్నిక్ ఫేమిన్ అంటే—ఫేమిన్ పోదు.

మిస్టర్ స్పీకర్ :—మేము రాయలసీమ కాలంలో బాధపడుతున్నప్పుడు ముఖ్యమంత్రిగారు ఆ విషయం ప్రస్తావించలేదు అన్నారు.

శ్రీ సి. వెంక. రాజేశ్వరరావు :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారి సమాధానాలు ఎలా వస్తున్నాయంటే—చాలామంది ఉపప్రశ్నలు వస్తున్నాయి. డబ్బు ఇచ్చేవాడు, శబ్దం ఇవ్వనివారు ఎవరు—అనేబదులు వారు రాయలసీమ అభివృద్ధి గురించి ఏమి చెస్తున్నారో చదివితే బాగుంటుంది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అధ్యక్షా, అది సమయం వచ్చినపుడు చెబుదాము అనుకొన్నాను. గవర్నర్ ఎడ్రస్‌లో యీమూడు అంశాలే వచ్చాయి. రేపు ఎట్లాగైన ఫైనాన్స్ మినిస్టర్ స్పీచ్‌లో వస్తుంది. ఎట్లాగూ రెవిన్యూ డిమాండ్, జి. ఎ. డి. డిమాండ్ వస్తుంది కాబట్టి అపుడు చెబుదామని అనుకొన్నాను.

Sri G. Sivayya : -That is too long way off.

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి :—రాయలసీమ కరువు అనేది లోకవితము. ఏ జిల్లాలో అవేలాండ్ ఏరియా ఉన్నప్పటికి అప్పుడప్పుడు మూడు సంవత్సరాలకు నాలుగు సంవత్సరాలను వర్షాభావం పల్ల కొన్ని పరిస్థితులు ఏర్పడతాయి. అది దేశ వ్యాప్తంగా ఉన్నటువంటి పరిస్థితి. కాని ముఖ్యంగా రాయలసీమది ఇవ్వాళ కాదు, ఇదివరకు 1960 లో తిరుపతి సమావేశం అయినప్పుడుకూడ నేను మనవి చేశాను. This is a peculiar area. రాయలసీమే కాదు, రాయలసీమ చుట్టుపక్కల ఉన్న మహారాష్ట్రలో మైసూరులో ఒక లక్ష చదరపు మైళ్లు. అందులో 50 వేల చ. మైళ్ళు ఆంధ్రరాష్ట్రంలో ఉన్నది. దీనికి 100 సంవత్సరాల చరిత్ర ఉన్నది. ఎన్ని కరువులు వచ్చినాయో, ఎంతమంది నష్టపడ్డారో, ఎంత ఎకానమికి దెబ్బ తగిలిందో, అంతా చరిత్ర ఉన్నది. ఇవ్వాళ సునం సృష్టించినది కాదు. దాని పైన కాన్ఫరెన్స్ జరగడం, సింపోజియంలో నాలుగవ పంచవర్ష ప్రణాళికలో అది అంగీకరించడం, సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీముగా పెట్టుకోవడం యివన్ని జరిగినాయి. దాని తరువాత దీనిని స్పెషల్‌గా ట్రీట్ చేసుకోవలసిందని అనుకొన్నాము. 15 సంవత్సరాల ప్రాస్పెక్టివ్ డెవలప్‌మెంటుకు రేపు వచ్చే 5 సంవత్సరాలలో ఈ ప్రణాళికలో ఏమేమి అంశాలు పెట్టాము, యింకా అదనంగా పెట్టడానికి ఉన్నదా, లేక వర్యారిటీస్ మార్చుకోడానికి అవకాశం ఉన్నదా, అనేవాటిని రెవ్యూ చేసుకొనే అధికారాలు ఉండేటట్లు రాయలసీమ బోర్డును వేయాలని ప్రభుత్వం సంకల్పించిందని నేను మనవిచేస్తున్నాను. దాని సందర్భంగానే మొన్న సమావేశ పరచినప్పుడు 60,65 మంది శాసనసభ్యులు దయచేసినారు. వారి అభిప్రాయాలు చెప్పినారు. దానిపైన కొద్ది రోజులలోనే నిర్ణయం చేస్తామని మనవిచేస్తున్నాను. ఇది ఒక ఏరియాకు విరుద్ధం కాదు. ఇంకొక డ్రాట్ ఏరియా సఫర్ కాదు. కాని దీని ప్రత్యేకతను గమనించి మనం అభివృద్ధి చేయవలసి యుంటుంది. గత సంవత్స

రాలలో కూడ ఎలక్ట్రిసిటి విషయం, పంప్ సెట్స్ విషయం, యింకో కార్యక్రమం. ఏది పెట్టుకొన్నప్పటికి రాయలసీమ ఏమాత్రం సిఫర్ కాలేదు. ఇంకా అదనంగా ఖర్చు పెట్టడం జరిగింది. కాని అమాత్యం వల్ల పరిస్థితి తీరేటటువంటిది కాదని ప్రభుత్వం గుర్తించింది, దేశం గుర్తించింది. అందుకని దానికి ప్రత్యేకంగా సహాయం చేయాలి, మనం వనరులను కూడ సమకూర్చుకొని చేయాలనే సంకల్పంతో ఉన్నదని మనవి చేశాను. ఈ బోర్డు యింకొకరికి విరుద్ధం కాదు. ప్రతి అప్ లాండ్ ఏరియాకు ఒక బోర్డు అనడం కూడ అసందర్భమైన మాట. దీనికి ప్రత్యేకత ఉన్నదని మనవిచేస్తున్నాను. డ్రాట్ ఏరియా స్కీము కూడ నాలుగవ పంచవర్ష ప్రణాళికలో ఉన్నది. దానికి ఎన్ని కోట్ల రూపాయలు కేటాయించబడినాయో, అక్టోబరు నెలలో జరుగుతుంది. ఆ కేటాయించబడిన 74 తాలూకాలలో దాదాపు 44, 45 తాలూకాలు ఒక్క రాయలసీమలోనే ఉన్నాయి. ఆ సందర్భంగా అదనంగా మనం ఏమి చేయడానికి అవకాశం ఉంటుందో అది మనం ఆలోచించుకోవలసిఉంటుందని మనవిచేస్తున్నాను.

(శ్రీ) సి. హెచ్. సుబ్బారాయుడు :—పర్మనెంట్ మెజర్స్ గురించి ముఖ్యమంత్రిగారు తెలిపిచ్చారు. అయితే యిప్పుడు యింతవరకు వర్షాలు పడలేదు. విత్తనాలు పడలేదు. ఎట్టనేలలో విత్తనం పడినాగాని, వర్షం వచ్చినగాని ప్రయోజనం లేదు. డ్రింకింగ్ వాటర్ ప్రాబ్లెమ్ సాల్వ్ చేయాలంటే కూడ జిల్లాలలో అలాట్ మెంట్స్ లేవు. ప్రస్తుతం రిలీఫ్ వర్క్స్ గురించి ముఖ్యమంత్రి గారు ఏదైనా శాంక్షన్ చేస్తే తప్ప లేకపోతే చాల విషమ పరిస్థితులకు దారి తీస్తుంది. దానిని గురించి ముఖ్యమంత్రిగారు శ్రద్ధ తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—ఇదివరకే నేను మనవిచేశాను. డ్రాట్ రిలీఫ్ సందర్భంగా రాయలసీమ జిల్లాలకు తగిన కేటాయింపులు చేయడం జరిగింది. అదనంగానే జరిగింది. ఈ సంవత్సరం పరిస్థితులు అంత బాగాలేవు కొన్ని తాలూకాలలో. దాని కోసం రెవెన్యూ బోర్డు మెంబరును స్వయంగా వెళ్లి తనిఖి చేసి తాత్కాలికంగా అక్కడికక్కడనే కొన్ని కేటాయింపులు చేసి రావలసిందని ఉత్తరువులు యిచ్చినామని మొట్టమొదటనే చెప్పినాను.

Sri K. Rajamallu:—The Chief Minister has forgotten one thing which is most important. He knows that for the last six or seven months, schools and colleges have been closed. He has cleverly said nothing. The parents and the people in Telangans are very much worried about this. Will he kithdly let us know what the Government intends to do in this respect ?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—అధ్యక్షా, నేను యివ్వాళ కాదు, రేడియో ప్రసంగం చేసినా, నేను ఏదైనా ప్రెస్ వారికి మనవిచేసినా, దయచేసి యువకులైన వారు విద్యార్థులు కాలేజీలో ఉండనీ, హైస్కూలులో ఉండనీ, మీరు ఏ మాత్రం మీ చదవులు చెడగొట్టుకోవద్దు మీరు చదువుకొని ముందు అవకాశాలు చేజిక్కించుకోవాలని వారికి చెపుతూనే ఉన్నాను. ఈమధ్య ఇన్ ఫర్మేషన్ మంత్రిగారుగాని, ఎడ్యుకేషన్ మంత్రిగారుగాని అనేకసార్లు చెప్పటం జరిగింది. కొంత

మంది శక్తి ఉన్నవారు వేరే వేరే చదివించుకోడానికి అవకాశం దొరుకుతున్నది. సామాన్య కుటుంబాల నుంచి వచ్చిన వారికి చాలా పని కలుగుతున్నది. వారి భవిష్యత్తుకే పని కలుగుతున్నదని కూడ చెప్పడం జరిగింది. మీకు తెలుసునను కుంటాను. ఇదివరకు రిక్రూట్ మెంటుకు ఏజ్ 25 సంవత్సరాలు ఉన్నది. ఇప్పుడు 28 సంవత్సరాలకు పొడిగించడం జరిగింది. ఎందుకంటె ఈ పిల్లలకు ఎంప్లాయి మెంట్ ఆపర్ట్యూనిటీస్ 25 ఏళ్లకు అయిపోతాయి కాబట్టి వాళ్లకు దొరకకుండా ఉంటుందేమోనని, వాళ్లకు అనంగా ఛాన్స్ యిస్తామనే సంకల్పంతోనే చేస్తున్నాము. నేను రాజమల్లుగారితో యితర స్నేహితులతో మనవి చేసేది— విద్యార్థులను దీనిలోకి రాకుండా నిరుత్సాహ పరిచి వారు కాలేజెస్‌కు, హైస్కూల్స్‌కు అటెండ్ అయి ఉత్తీర్ణులై రేపు వచ్చే అవకాశాలను వారు చేజిక్కించుకొనేటట్లు అందరము ప్రయత్నం చేస్తే సాధ్యం అవుతుంది. లేకపోతే ప్రభుత్వం ఏదో నిర్ణయం చేసినది మేము ఏదో గోల చేస్తాము అని మీరు అనకపోయినప్పటికి యితరులు యింకో మాదిరిగా అనుకొనే ప్రయత్నం చేసినట్లయితే వారి భవిష్యత్తుకు ఎంత హాని చేస్తున్నామో ఆ సంగతి మన అందరికి విదితం పేరెంట్స్ రిచేసిలైజ్ చేసినారు. 90, 95% of the boys and girls are prepared to attend ఉపాధ్యాయులకు కూడ మనవి చేశాము. కాని అక్కడ ఒక పెడ్ తగలబెట్టి, యిక్కడ ఒక రాయివేసి. ఏదో చేసి వాళ్లను భయభీతిలో పెట్టి రాకుండా చేయాలనే ప్రయత్నాలకు ఎవరూ దోహదం చేయకూడదు. అటువంటి వారిని నిరుత్సాహపరచాలి. ఆ శక్తులను ఎదుర్కొనాలి. విద్యార్థులందరు హైస్కూల్స్‌కు కాలేజెస్‌కుపోయి బాగా చదువుకొని ముందుకువచ్చే ప్రయత్నాలు ప్రభుత్వంతోపాటు అందరు స్నేహితులు నిండు హృదయంతో సహకరించాలని నేను వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

Mr. Speakar :--The question is :

Add the following at the end :—

But regrets to note the fact that the caste Hindu bigots are attacking and murdering Harijans to prevent them from excercising their legitrimate rights.

The motion was negatived.

Mr Speaker :—The question is :

Add the following at the end :

But regrets the omission in his address about reign of terror let loose on the harijans in the State.

The motion was declered negatived A divisision was demanded. and the House then divided.

Ayes – 45 Noes—124 Neutrals—3.

The motion was negatived.

Mr. Speaker :—The question is :

Add the following at the end :—

But regrets to note the failure of the Government in extending power to the needy villages in Telangana region and other backward areas.

Add the following at the end :

But regrets to note that no mention is made about the drought conditions in Nalgonda District and some other areas of Telangana and Rayalaseema and the failure of the Government in rendering any tangible assistance to the distressed ryots and agricultural labourers.

Add the following at the end :—

Regret that the Governor's Speech does not make mention in regard to fiscal matters and effective policy to deal with the internal situation of the State and no mention is made at what stage the 'Bharghava Report' is.

Add the following at the end :

Regret to note that the price of food grains are growing high and no solution or approach is made in this behalf.

Add the following at the end : —
Regret to note that the addres has omitted the following :

"The address has omitted a correct political solution to Telangana problem. The Government should have immediately released the detenus and call for a round-table conference, with all parties to find out a solution, the Chief Minister resigning and the Presidential Rule being imposed meanwhile."

Add the following at the end :—

Regret to note that the address has lacked the following :—

"The Government has failed to solve the problems of the Girijans in special and that of the poor sections in generaal has given rise for the movement of Naxalities. The Government instead of solving the problems, is treating this as a law and order problem."

The motions were negatived.

Mr. Speaker :—The question is :

Add the following at the end :—

Regret to note that the Address has omitted the following :

"Eradication of famine in the State especially in Rayalaseema has not been made mention of in the Address."

The motion was declared negatived. A Division was demanded the House then divided thus :

Ayes— 47 Noes—125 Neutrals—1

The motion was negatived.

Mr Speaker :—The questionis :

Add the following at the end :—

Regret to note that the following is omitted in the Address :

"Though lakhs of acres of assignable banjar land is available in the State, the Government has not undertaken a specific programme for assignment."

The motion was declared negatived.

A division was demanded. The House then divided.

Ayes—48 Noes—125 Neutrals—Nil.

The motion was negatived.

Mr. Speaker :—The question is :

Add the following at the end :—

That the Address did not mention any specific measures of safety and security to Andhra living in the twin cities and other disturbed Telangana areas and no assurances of compensation given for the loss of property etc., in the Telangana disturbances.

The motion was negatived.

Mr. Speaker :—The question is :

Add the following at the end :-

That the Address did not suggest economic and political measures for the emotional integration of four lakhs of Telugu people.

The motion was declared negatived.

A division was demanded.

The House then divided.

Ayes—48 Noes—125 Neutrals—N 1

The motion was negatived.

Mr. Speaker :—The question is :-

Add the following at the end :—

That the Government failed in its responsibility to relieve unemployment and land to the landless in Telangana districts.

Add the following at the end :

That the Governor's Address missed to point out that the anarchic condition in Telangana area due to exploiters, political opportunists and fascistic elements trying to subvert the democratic progress of the united Telugu people.

Add the following at the end :

That the Government did not realise that repressive measures and counter violence are no solution to separatist Telangana agitation but a genuine leadership should educate the people, ameliorate their economic conditions and unite them on the basis of working class and peasant unity isolating the political opportunists and anti-social elements.

Add the following at the end :-

That the Government has not finalised the Fourth Five Year Plan and the backward regions of the entire State are kept still under-developed inspite of Three Five Year Plans.

Add the following at the end :

Regret that the Government has no plan for the relief of unemployed and underemployed in the State.

Add the following at the end :

Regret to note that the State is ruled by the agents of exploiters, the landlords and capitalists.

Add the following at the end :

That the Government left the poverty stricken hilltribe peoples of Girijans in the grip of landlord exploiters and in the name of eliminating Naxalite violence, itself resorting to brutal repression and firing of innocent people.

Add the following at the end : —

That the conditions of the working class in the State is deplorable, elementary trade union rights are trampled upon, unfair labour practices are being encouraged, the shortsighted employers in textiles, jute, sugar, cement and other industries are resorting to vindictive and repressive measures against the workers and the Government is not assuring enough protection for the rights of the workers.

Add the following at the end :-

That the Municipal Administration in the State is inefficient and needs total overhauling.

Add the following at the end :-

Regret the failure of the Government and Osmania University to function the educational institutions putting the young people to loss of studies for the last eight months.

Add the following at the end :—

That the Address did not mention that the expension of the Andhra Pradesh Ministry is a loss to tax payers money.

Add the following at the end :

That the Address did not make any assurance for the happiness advancement and prosperity of the people of Andhra Pradesh.

The motions were negatived.

Mr. Speaker :—The questionis :

తీర్మానము చివర యీ క్రింది విషయము చేర్చాలి.

తెలంగాణాకు యిప్పటివరకు పెద్ద మనుష్యుల ఒప్పందం అమలు జరుపుటలో కొన్ని పొరపాట్లు జరిగినందుకు చింతించుతూ...

తీర్మానము చివర యీ క్రింది విషయము చేర్చాలి.

"ప్రధాని సూచించిన అష్టసూత్ర ప్రణాళికను వెన్వెంటనే అమలు జరుపుటలోను, మిగులు నిధులు తేల్చుటలోను కొంత జాప్యం జరిగినందులకు, ఒరుగుచున్నందులకు కొంత విచారం కలుగుచున్నది."

తీర్మానము చివర ఈ క్రింది విషయము చేర్చాలి.

"ఆంధ్ర ప్రాంతంకు చెందిన వుద్యోగ కుటుంబాలు యీ సందర్భములో అమిత బాధలకు గురియగుచున్నాక, తీవ్ర మానసిక వ్యధకులోనైన సంగతి ప్రభుత్వం గమనించినా, గూండాల స్వైర విహారంలో వారికి కావలసినంత రక్షణ కల్పించలేక పోయినందులకు ప్రభుత్వానికి బాధ లేక పోతేదు,"

తీర్మానము చివర యీ క్రింది విషయము చేర్చాలి.

"నక్సలయిట్ల పేరుతో సంఘ వ్యతిరేక శక్తులక్కడక్కడ తలెత్తి ప్రజల భయభ్రాంతుల చేయు వదంతులు కల్పించి, ధనవంతుల తదితరుల దోపిడీ చేయు ప్రయత్నాలు ప్రభుత్వం గమనించక పోలేదు."

తీర్మానము చివర ఈ క్రింది విషయము చేర్చాలి.

"కొన్ని కొన్నిచోట్ల విచక్షణా రహితంగా పోలీసులు అమాయక ప్రజల హింసించినట్లున్న, అమాయకులు వీరి కాల్పులకెరయైనట్లు నచ్చిన ఫిర్యాదుల ప్రభుత్వ దృష్టిలో వున్నవి.

తీర్మానము చివర యీ క్రింది విషయము చేర్చాలి.

"నెల్లూరు జిల్లా, దర్శి తాలూకాలో తుఫానువల్ల వేలకొలది యింట్లు, వేలకొలది పశువులు నష్టపడి ప్రజలకు కలిగిన విపరీత నష్టం ప్రభుత్వం గమనించినది."

The motions were negatived

Mr. Speaker :—The question is :

"That an Address be presented to the Governor as follows : -

"That the Members of the Andhra Pradesh Legislative Assembly assembled in this Session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to both the Houses of the Legislature assembled together on the 14th August 1969."

The motion was adopted.

GOVERNMENT BILL

THE ANDHRA PRADESH (ANDHRA AREA) PROPRIETARY ESTATES VILLAGE SERVICE AND THE ANDHRA PRADESH (ANDHRA AREA) HEREDITARY VILLAGE OFFICES LAWS (REPEAL) BILL, 1969.

Sri P. Thimma Reddy :— I beg to move :

"That the Andhra Pradesh (Andhra Area) Propritary Estates' Village Service and the Andhra Pradesh (Andhra Area) Hereditary Village Offices Laws (Repeal) Bill, 1969, be read a first time."

Mr. Speaker :—Motion moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, మొన్ననే మేము మిమ్ములను అడిగాము ఈ బిల్లులో ఏమీ లేదు. జి.ఓస్ యిచ్చారు. అవి మేము చదువుకోడానికి. వీలుగా వుంటుందని తమదృష్టికి, మంత్రిగారి దృష్టికి తీసుకు

పచ్చాము. నాలుగు రోజులక్రిందట—బిల్లు లీవ్ ఆఫ్ ది హౌస్ అడిగినప్పుడే మేము చెప్పాము. ఇంతవరకూ మాకు యివ్వలేదు. మేము యింక ఏమి డిస్కస్ చేస్తాం ?

(శ్రీ) పి. తిమ్మారెడ్డి :—ఆమ ఉత్తర్వు కోరుతున్నాను. అవి తయారయ్యాయి. పంపుతాము.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య:—ఇప్పుడు యిస్తారు. వాటిని చదువుకోవడానికి మాకు అవకాశం వుండాలి. దానిని దీనిని చూస్తే మీకు తెలుస్తుంది. ఇదివరకు వున్న ఆర్డర్సు అన్నీ రద్దు చేశాము అన్నారు. దానికి మేమేమి చెప్పేది లేదు. దానికి బదులు ఏమి వున్నట్లు లెక్క ? దేనిపై డిస్కస్ చేయాలి ?

(శ్రీ) పి. తిమ్మారెడ్డి:—ఇది ఒక కాన్‌స్టిట్యూషనల్ రిక్వయిర్‌మెంట్ దానిని యిక్కడ మనం ప్రవేశ పెట్టవలసివచ్చింది. ప్రవేశ పెట్టాము.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—అంతవరకూ గవర్నమెంటు వాక్యూమ్‌లో వున్నదా? గవర్నమెంటు వాక్యూమ్‌లో వుండదుగదా. కాన్‌స్టిట్యూషనల్‌గా యిబ్బంది వున్నది. అందువల్ల తీసుకొచ్చామంటున్నారు. దానికి మాకు అభ్యంతరంలేదు. దానికి బదులు ఏమి ఎగ్జిక్యూట్ చేస్తున్నారు? విలేజ్ ఆఫీసర్సుకు సంబంధించికూడా ఎన్నో జి.ఓస్ యిచ్చారు. అవి మాకు యింతవరకూ ఇవ్వలేదు. ఈ బిల్లు రాబోతుందనే విషయం తెలిసే స్పీకర్ గారి దృష్టికి యీ విషయం తీసుకురావడం జరిగింది.

Mr. Speaker :—If you have no objection we shall take this up tomorrow. We shall take up the other bills tomorrow. In the meanwhile I shall give instructions to the Ministers to circulate copies of the necessary orders.

(శ్రీ) ఎ. మాధవరావు :— ఆ రూల్సు కాపీ కూడా యివ్వమనిచెప్పండి.

(శ్రీ) సి. వి. కె. రావు :— దీనికి సంబంధించి సుప్రీంకోర్టు జడ్జిమెంటు వున్నది. ఆ కాపీ కూడా యివ్వడం మంచిది.

THE ANDHRA PRADESH PANCHAYAT SAMITHIS AND ZILLA PARISHADS (AMENDMENT) BILL, 1969.

Sri T. Ramaswamy :—Sir, I beg to move :

"That the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill 1969 be read a first time".

Mr. Speaker :—Motion moved.

(శ్రీ) టి. రామస్వామి :—అధ్యక్షా, ఈ మధ్యన పంచాయతీల టరం ఒక సంవత్సరం ఎక్స్‌టెండు చేయవలసిన అగత్యం కలిగింది. అట్లా ఎక్స్‌టెండు చేసినప్పుడు పంచాయతీ సర్పంచిలు పంచాయతి సమితుల ప్రెసిడెంటును ఎన్నుకోవడంలో పాత పంచాయతీల సర్పంచిలు కొత్త పంచాయతీల ప్రసిడెంట్లను ఎన్నుకోవడం సబబుగా వుండదు కనుక వారి టరం కూడా ఇదివరకు 6 నెలలు

మాత్రమే ఎక్స్‌టెండు చేయడానికి అధికారం వున్నది. అది ఒక సంవత్సరం ఎక్స్‌టెండు చేయడానికి దీనితోపాటు అధికారం తీసుకుంటున్నాము. ఈ పంచాయతి సమితులలో వుండే కో ఆప్టెడ్ మెంబర్సుకు టరం ఎక్స్‌టెండ్ చేయడానికి ప్రభుత్వానికి అధికారం లేదు. అందుచేత వారి టరం కూడా ఒక సంవత్సరం ఎక్స్‌టెండు చేయడానికి అధికారము తీసుకుంటున్నాము. స్టాండింగు కమిటీ మెంబర్సుకు కూడా టరం ఎక్స్‌టెండు చేయడానికి అధికారం లేదు. వారి టరం కూడా ఒక సంవత్సరం ఎక్స్‌టెండు చేయడానికి ఇప్పుడు అధికారం తీసుకుంటున్నాము. ఈ రెండింటికి కూడా ఎన్నిక చేసినట్లయితే ఏ సంవత్సరాలు పవరులో వుంటారు కాబట్టి ఎలక్షను లేకుండా ఒక సంవత్సరం పాటు, పంచాయతీ సర్పంచీలతో పాటు వీరి ఎన్నిక కూడా ఎక్స్‌టెండ్ చేయడం అవసరమని, ఆ విధంగా ప్రభుత్వం అధికారం యివ్వవలసిందని యీ బిల్లులో కోరుతున్నది. జిల్లాపరిషత్తుల చైర్మనులు, వైస్-చైర్మనులుకూడా— వారి టరం కూడా 6 నెలలు మాత్రమే ఎక్స్‌టెండుచేసే అధికారం ఉన్నది, అది కూడా ఒక సంవత్సరం ఎక్స్‌టెండు చేయడానికి అధికారం కోరుతున్నాము. కో ఆప్టెడ్ మెంబర్సుకు, స్టాండింగు కమిటీ మెంబర్సుకు కూడా ఒక సంవత్సరం ఎక్స్‌టెండు చేయడానికి అధికారం తీసుకోవలసిన అవసరం వచ్చింది. ఆ విధంగా యీ సవరణ బిల్లు ఫస్టు రీడింగు పాస్ చేయవలసినదని కోరుతున్నాను.

(శ్రీ) ఎం. బి. పరాంకుశం :—అధ్యక్షా, మంత్రిగారు యీ బిల్లును ప్రవేశ పెట్టడంలో యీ సభ్యుల పదవీ కాలాలు పెంచడంకోసం ఉద్దేశాలు చెప్పారు. కాని, అట్లా పెంచవలసిన అవసరం ఏమిటనేది—కారణాలు—చెప్పలేదు. పంచాయతీ ఎన్నికలు జరిపించవలసినది వాయిదా వేయవలసిన అవసరం, ఆ ప్రత్యేక పరిస్థితులు ఏమిటో మంత్రిగారు స్పష్టంగా చెప్పడం లేదు. అది దాచిపెట్టడం కూడా జరిగినట్లుగా వున్నది. ఈ ఎన్నికలు ఒక సంవత్సరం ఎందుకు పొడిగించాలి?

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, ఇప్పుడు అమెండుమెంటు ఏమిటి, అంతకుముందు వున్నది ఏమిటి— సెక్సన్‌లో వున్న తేడా ఏమిటి— ఎన్‌షూర్ యివ్వడం మాములు వున్నది. ఇప్పుడు అదికూడా పోయిందా?

(శ్రీ) టి. రామస్వామి :—అక్టు, అమెండుమెంట్సు అన్నీకూడా షెడిల్ మీద పెట్టాము, సభ్యులకు అందజేశాము.

(Mr. Deputy Speaker in the Chair)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—ఒరిజినల్ యాక్టుకూడా ఇచ్చివుంటే బాగుంటుందికదా.

Sri T Ramaswamy:—We are only referring it to the Reginol Committee.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య:—రీజినల్ కమిటీకి పంపిస్తున్నాము. కాబట్టి ఇప్పుడు మాట్లాడవద్దు అంటారు. ఆసలు యిస్యూస్ వున్నట్లయితే ఇప్పుడే యిన్‌వాల్వుచేసి రీజినలు కమిటీకి తీసుకువెళ్ళవలసిన అవసరంవుంది.

Sri T. Ramaswamy :—I assure the House that I will place it before the House.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య: —ఇప్పుడు ఈ లా వ్సు ఎం దు కు జరిగింది?

(శ్రీ) వి. నిరంజనరావు: —ఈబిల్లుకూడా రేపుతీసుకుంటే బాగుంటుంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: —అట్లా అక్కరలేదు. వారు ఇవ్వవలసివుండె కాని యివ్వలేదు. They should not repeat it again.

(శ్రీ) టి. రామస్వామి: —ఇందులో పెద్దచేంజెస్ ఏమిలేదు. ఐ యామ్ సారీ, యివ్వనందుకు. I will place it before the House.

(శ్రీ) ఎం. వి. పరాంకుశం (ఉనుకూరు): —ఈసవరణ తీసుకురావలసిన అవసరాన్ని మంత్రిగారు స్పష్టంగా వెల్లడించలేదని తమదృష్టికి తెస్తున్నాను. ఒకసంవత్సరకాలం పొడిగించడానికి అధికారంకోరుతూ ఈసవరణ తెచ్చారు. ఏతెలంగాణా సమస్యను తట్టుకోలేక, పంచాయితీ ఎన్నికలు తట్టుకోలేక యీ సంవత్సరం వాయిదా వేశారో యీసంవత్సరకాలంలో మాత్రం ఈతెలంగాణా సమస్య పరిష్కరింపబడుతుందనే నమ్మకంలేదు. అట్లా పరిష్కరించలేనప్పుడు మళ్లా పొడిగింపుకోరుతూ మరొకబిల్లు తేవడానికికూడా ప్రభుత్వము ఆలోచించవచ్చు. ప్రభుత్వము ఇట్లా సమస్యలు పరిష్కరించలేక సభ్యుల, పంచాయితీ ప్రసిడెంట్ల, సమితి మెంబరుల, జిల్లాపరిషత్తు చైర్మనుల పదవీకాలం పొడిగించుకుంటూ పోతుంటే ఇది ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధమైన పనిగామాత్రమే వుంటుందని నేను మీద్వారా మంత్రిగారికి మనవిచేస్తున్నాను. ఈబిల్లులో సభ్యుల పదవీకాలం ఒకసంవత్సరం పొ డి గిం చా ల న్న దే ప్రధానఅంశం. అవసరమైతే ఎంతకాలమైనా యీ పదవులను యిట్లా పెంచుకుంటూపోవడం ప్రధానోద్దేశంగా కనిపిస్తోంది. ఈసభలో అనేకమందిసభ్యులు, ముఖ్యంగా సభానాయకులు మాట్లాడేటప్పుడు యీరాష్ట్ర సమైక్యత, సమగ్రతలస్వభావం కాపాడాలని మాఉద్దేశం. అందరూ దీనికోసం పనిచేయాలిఅన్నారు. నిజంగా ఇదే ఈసభ్యులఉద్దేశం, ముఖ్యమంత్రిగారిఉద్దేశం అయితే, రాష్ట్ర సమైక్యతను, సమగ్రతను కాపాడాలనుకుంటే రీజినలుకమిటీ వుండడం అవసరమని, అనుకుంటే సెలక్టు కమిటీకి పంపడం మంచిదని చెబుతున్నాను. తెలంగాణా రీజినలుకమిటీ అనేదానిని రద్దుచేయలేనివారు సమగ్రతగురించి, రాష్ట్రఐక్యత గురించి మాట్లాడడం బైటకుచెప్పేమాటతప్ప సద్భావంమాత్రం కాదని నేను నమ్ముతూ తమద్వారా మనవిచేస్తున్నాను. తెలంగాణా రీజినియల్ కమిటీ కూర్చుని తెలంగాణాప్రాంతానికి ఈబిల్లు ఎట్లా ఉపయోగపడుతుందో సలహాలు చెప్పడానికి వంపుతున్నారు. అంటే తెలంగాణావారు వేరే ఆలోచించండి, మిగతాప్రాంతంవారు వేరే ఆలోచించండి అనే ఏర్పాటుధోరణి కనబరస్తూ మనం రాష్ట్రసమైక్యతను కాపాడగలమా అనేది ఆలోచించాలి. ఈవిధంగా రీజినియల్ కమిటీకి వంపే పద్ధతిని మార్చుకోవాలని అవసరమైతే సెలక్టు కమిటీకిపంపి బిల్లును పరిశీలింపచేయడం మంచిదని మనవిచేస్తున్నాను. ఐక్యతకోరేవారు

ప్రథమ సోపానంగా రిజినియల్ కమిటీని రద్దుచేయాలని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :—అధ్యక్షా, మొదట్లో ఒక ఆర్డినెన్సు తీసుకురావడం, తదుపరి ఈనాడు బిల్లుగా తీసుకురావడం జరిగింది. దీనిక్రింద పంచాయతీరాజ్ సంస్థల టరంను పొడిగించడం జరిగింది. ఇంతకుముందు మిత్రులు చెప్పినట్లుగా, ఇది ప్రజాస్వామిక సూత్రాలకు విరుద్ధంగా ఉందని నేను కూడా హెచ్చరించదలచుకున్నాను. పైకి బహు స్వల్పంగా కనపడుతున్నప్పటికి ఇది ప్రభుత్వ విధానంలోని పద్ధతిని సృష్టీకరణ చేస్తున్నది. సకాలంలో ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడం అనేది ప్రజాస్వామ్యంలో ముఖ్యమైన విషయం. దీనికి సంబంధించిన ప్రభుత్వ పాలసీని ప్రజలు ఎన్నుకొనిన శాసనసభముందుకు తీసుకురావడం అనేది, దానిపై ఆమోదం తీసుకోడం అనేది ప్రభుత్వ మూల లక్ష్యం. ఈ సూత్రాన్ని ప్రభుత్వం కాలదన్నింది. ఆ విధంగా చేయడానికి ప్రభుత్వానికి ఏమి అడ్డం వచ్చింది ? పంచాయతీరాజ్ సంస్థలకు ఎన్నికలనేవి ప్రజాస్వామ్యానికి పునాదివంటిదికదా. వీటిలో చాలా లోపాలు జరుగుతున్నప్పుడు వాటిని సరిదిద్దడానికి రాష్ట్రంలో సుప్రీం బాడీ ఐన లెజిస్లేచరు ముందుకు ఎందుకు రాకూడదు ? అటువంటి పద్ధతిని అవలంభించకుండా ఆర్డినెన్సు తీసుకురావడం ఎట్లా సవ్యమైన విషయం అని అడుగుతున్నాను. ఇటువంటి పద్ధతులవల్లనే మనకు స్వతంత్రం వచ్చి 22 సంవత్సరాలైనా ఆధోగతితో ఉన్నాము. కేంద్రంలో కాని ఆంధ్రప్రదేశ్‌లో విపరీతమైన పరిస్థితులు వస్తున్నాయంటే పేర్వాటు భావాలు వస్తున్నాయంటే పాలించే పెద్దలు మనస్సులను పరిశోధన చేసుకోడం మంచిదని భావిస్తున్నాను. మనకు కావలసింది మంత్రి పదవులు. అవి ఉంటే సరిపోతుందని అనుకోడం పరిపాటి ఐపోయింది. అధికారంలో ఉన్నవారికి సహజంగా మంత్రిపదవులు వస్తుంటాయి. బాధ్యతగల స్థానంలో ఉన్నప్పుడు ప్రజాస్వామిక మూలసూత్రాలను శాసించవలసిన ధర్మం మీకు ఉందని మనవిచేస్తున్నాను. దీనికి ఎందుకు జంకుతున్నారని అడుగుతున్నాను. మీకు సంఖ్యాబలం ఉందికదా, ఏది కావాలన్నా చేతులు పైకెత్తే వారున్నారుకదా, సమావేశం ఏర్పాటుచేసి ఆమోదం పొందేబదులు నిరంకుశంగా ఎందుకు ఆర్డినెన్సు ఎందుకు జారీచేయవలసి వచ్చిందని ప్రశ్నిస్తున్నాను. ఈ విమర్శ లెక్కలేదని పాలకవర్గం భావించవచ్చును. ఇటుపంటి పద్ధతులు అవలంభించడంవల్లనే విపరీతమైన పరిస్థితులు దేశంలోను రాష్ట్రంలోను వచ్చినాయని మరల హెచ్చరిక చేస్తున్నాను ఎన్నికలు జరుగవలసిన అవసరం లేదంటే నిజానికి సంవత్సరానికి ఒకసారి ఎన్నికలు వచ్చినా మంచిదే. ప్రజాస్వామ్యంలో ఎన్నికలనేవి ఒక పరీక్షవంటివి. అటువంటి పరీక్షలు ఐదు సంవత్సరాలకు ఒకసారి కాక ఇంకా తరచుగా వచ్చినా మంచిదే. దానికి భయపడవలసిన అవసరం లేదు. దీనికి కారణం ఏమిటంటే రాష్ట్రంలో పరిస్థితులు బాగాలేవు అంటున్నారు. మిగతావాటికి తెలంగాణా ఆందోళన కారణం కావచ్చును. ఎన్నికల కార్యక్రమం ప్రజలు చర్చించడం ద్వారాను ప్రజలు తమ ప్రతినిధులను

ఎన్నికొనడం ద్వారాను అరాచకమైన ధోరణులు, వేర్పాటు ధోరణులు నశించడానికి అవకాశం ఉంటుంది. ఎప్పుడైతే ప్రజలు స్వేచ్ఛగా పాల్గొనడాన్ని అరికడదామనుకుంటామో, అప్పుడే అరాచక నిధానానికి అవకాశం ఉంటుంది. ఇది చిన్న విషయంగా మంత్రిగారికి కనిపించవచ్చును. ఇందులో మూలసూత్రం ఇమిడి ఉంది కనుక సరియైనవది కాదని భావిస్తున్నాను. ఇప్పుడైనా మించిపోయింది లేదు. జూన్ 1970 వరకు గడువు పెట్టుకున్నారు. ఇది ఎందువల్ల ఉద్భవించినదో అబ్జక్ట్స్ అండు రీజన్స్‌లో చెప్పలేదు. రాష్ట్రంలో అశాంతి పరిస్థితి ఉంది అంటే దానిని ఎదుర్కొడానికి ఇదేనా మార్గం? అశాంతి ఉంది కాబట్టి ప్రజలు మధ్యకు శాసన సభ్యులు, మంత్రులు వెళ్ళి నచ్చచెప్పి సమాధానపరచాలని శాసనం చెస్తే ప్రభుత్వానికి మంచి నపోర్టు వస్తుంది. అశాంతి ఉంది, వైషమ్యాలున్నాయి. వేర్పాటు ధోరణులున్నాయి. కనుక పంచాయతీరాజ్ సంస్థలకు జరుగవలసిన ఎన్నికలు వాయిదా వేస్తామంటే అది పరిష్కార మార్గంకాదు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి జూన్ 1970 లో కాకుండా వెంటనే ఎన్నికలు పెట్టడానికి పూనుకోవాలని కోరుతున్నాను. ఎన్నికలలో పాల్గొనడంవల్ల కొన్ని మనస్తత్వాలు బాగు పడతాయి. డబ్బు ఉన్న వారికి డబ్బు పోయినా పదవులు వచ్చిన తరువాత సంపాదించుకుంటారు. ఎన్నికలవల్ల ప్రజల మధ్యకు వెళ్లడంవల్ల అరాచక వాదులు మనస్తత్వాన్ని మార్చడానికి అవకాశం ఉంటుంది. ఎన్నికలనేవి బ్రిటిషు వాడు ఉరికే మనలకు నేర్పలేదు. 200 సంవత్సరాలు ఇక్కడ ఉండి కాంగ్రెసు పాలకులకు అప్పగించి తన్నుకోకుండా సంసారాలు చేసుకోడానికి ఎన్నికలు నేర్పారు. ఈ ఎన్నికలలో ప్రజాస్వామ్యం పూర్తిగా ఉందనీ నేను అనడం లేదు. కాని దీని నుండి తప్పించుకోడానికి మరొక మార్గంలేదు. తక్షణమే ఎన్నికలు పెట్టడం మంచిదని మంత్రిగారిని కోరుతున్నాను. ఆయన మా జిల్లా వారు. వారివల్ల పోరపాటు పద్ధతులు జరిగితే ఆయనకు ఎంత కష్టమో, నాకూ అంతే కష్టం అవుతుంది కనుక ఎన్నికలు తొందరగా జరిపించాలని కోరుతున్నాను.

Sri G. Sivayya :—There must be reasons and objects to amend or to further amend an Act. When I just go through the objects here, I really wonder how this amendment has been brought before this House. What are the objects here? The Government has already got power to extend the period for six months. They want further six months. What are the reasons? Why do they want that power to be extended? Is it to enjoy power or is there any specific reason to extend that period? You can see, Mr. Deputy Speaker, there is no reason assigned in the Statement of Objects and Reasons. It is merely stated "As ordinary elections to Gram Panchayats due in May, 1969 had been postponed the term of office of the existing members of Gram Panchayats, the Sarpanchas and Upa-sarpanchas had to be extended upto June, 1970". Why it has been extended, why it has been postponed nothing has been stated here. Therefore without knowing the Objects and Reasons of the Government, why should I

think in terms of supporting the Government in respect of this amending Bill. The Government ought to have come forward with the Objects and Reasons.

Now there are two things which I want to stress. I assume that the Government wants power to extend the period till one year perhaps due to the Telangana Agitation or some agitation elsewhere. There may be some agitation, but on account of that they need not be afraid of the people and go an extending time,- because the Samithis of Zilla Parishads have got statutory and executive powers to execute certain things. What is the Government at the State level and what is the Government at the Samithi level. To my mind, the Samithis and Zilla Parishads, as far as we are concerned, are more powerful in the districts than the Government itself. We are not bothered about what is happening in Hyderabad or State capital but we care more for the Samithis and Parishads which have got more power at the local levels. Therefore when such excutive and statutory powers are given to the Samithis and Zilla Parishads why should we extend for one year now? I can understand due to the Telangana agitation these elections have been postponed but they may be postponed in this area; where is the necessity to postpone in the other area. There must be some reason for a Bill like this. I don't want that the Government should take a dictatorial power in this manner. Already you have done it. All right, we agree but why do you want further six months. That means, we are unnecessarily interfering with the powers given to Zilla Parishads, etc. We do not know what type of set-up we are going to have. Therefore it is not good to extend from six months to another six months-total one year. Very good, the Parliament may also pass an Act that instead of 5 years they can have 25 years as the term of M.Ps Is it justified? No. If we have power to extend the period from 5 years to 10 years, are we justified? No Therefore, in that view, it is not good to extend the time for more than six months.

There is one more thing a dangerous thing, Sir. Here it is said "Provided that the Government may, by notification, for sufficient cause which shall be stated therein, direct that the said term of five years be extended upto such date as may be specified in the notification, such date being not later than one year.. .. ". That is over, Another point is: ".. the Government may, from time to time, by notification alter such date and fix another date instead....". Why, Sir. Now, under this provision the Government can fix a date and by another notification they can change the date. What for? This is nothing except keeping dictatorial power in the hands of the Government for their political ends.

Sri T. Ramaswamy :—All that is within a period of one year.

Sri G. Sivayya :—I agree; within that one year you can fix a date for elections and if it does not suit the Government for obvious reasons they may change the date by notification. That means you can go on changing within that one year period if it does not suit you for various reasons; you can simply change. That is how a Government like this will say. We have been experiencing this,-that when

the Government feels that they cannot push their own party candidate immediately, they can change the date. When the Government assumes power or obtains power from the Assembly, they can do as they please. That is our experience. Once the Government fix the date, they should not have the power to change. Where is the need to change. If any local thing comes, we will see later. Therefore I oppose this Bill. To get rid of these difficulties the best thing would be to refer the Bill to a Select Committee.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, ఈ బిల్లు శాశ్వతిక యిబ్బంది నివారించడానికి చేశామని అన్నారు. అసలు ఒక సంవత్సరం పోస్టు పోను చేయడం వచ్చిన తరువాత వెంగళరావు కమిటీ రిపోర్టులోని సూచనలను అమలు చేయాలి. ఆ సూచనలను తీసుకుని మొత్తంగా బిల్లు సమగ్రంగా తీసుకు వస్తే ఎంతో బాగుంటుంది. గవర్నమెంటు అతుకులమారి గవర్నమెంటు. బిల్లులు అతుకులమారి బిల్లులు. అతుకులమారి వ్యవహారం. ఒకటి సబ్‌స్టాన్షియల్‌గా సమగ్రంగా చేయడం అనేది ఈ ప్రభుత్వం వెర్బుకోలేదో, చేతకాలేదో, అలవాటు లేదో తెలియదు. బిల్లు తీసుకు వచ్చారు ఒక సంవత్సరం ఎగ్బుచెండు చేశారు. మరల ఒక సంవత్సరం పొడిగించకుండా చూడాలి. ఇందులో ఒకందుకు సంతోషించవలసి ఉంది. స్పెషల్ ఆఫీసరును వేస్తామని అనకుండా ఎలక్షను యిదివర్కు అయినవారినే కంటిన్యూ చేయడం సంతోషించవలసిన విషయం. ఆ పద్ధర్మం క్రింద అమాంతం ఎగ్బుచెండు చేశారు. ఒప్పుకోక తప్పదు. ఇది ఎనేబ్లింగ్ బిల్లు తప్ప మరొకటి కాదు. వెంగళరావు కమిటీ కొన్ని మంచి నిఘార్సులను చేసింది. పంచాయతీ సమితులకు డైరెక్టు ఎలక్షన్సు, జిల్లాపరిషత్తులకు ఎలక్షను కాలేజి పెట్టడం మొదలగు కొన్ని సూచనలు. ఇంకా చాలా ఉన్నాయి ఆవన్నీ పొందుపరచి ఒక అక్టు తీసుకు రావడానికి ఈ 8 నెలలు ప్రభుత్వానికి ఫ్రీ హాండు ఉంది. ఆ విధముగా చేస్తామని మాట చెబితే మాటలో విశ్వాసం లేకపోయినా సంతోషిస్తాము. తెలంగాణా సమస్య ఉంది కాబట్టి పోస్టుపోను చేస్తున్నామని చెప్పకపోయినా దీని వెనుక ఉన్న కారణం అదే. కాని ఎలక్షన్సు జరిపించి ఉంటే బాగుండేది. జిల్లాలో మీకు తెలుసును ప్రజలు కగాదాలు పడుతూఉంటే ఎన్నికలు పెట్టినప్పుడు వోట్ల వాడావేడిలో పడి అసలు సమస్య మరిచిపోతారు. పొలిటికల్ డైవర్షన్ ఉండేది. అటువంటి పొలిటికల్ డైవర్షన్ లేకుండా పోయింది. తెలంగాణాలో సమస్య ఉంటే ఆంధ్రలో ఎందుకు పోస్టుపోను చేయాలి? ఇంటిగ్రేషను అంటే ఇదే అనుకుంటున్నారు కదామరి. ఒక చోట పన్ను ఉండి ఒకచోట లేకపోతే రెండు చోట్ల వేయడం, ఒకచోట డెమోక్రసీ లేకపోతే రెండోచోట కూడా తీసిపారవేయడం అదే విధముగా అక్కడ ఎన్నికలు జరపడానికి వీలులేదు కాబట్టి మొత్తం రాష్ట్రంలో జరపకుండా వాయిదా వేస్తున్నారు. ఆరు నెలలకు మాత్రమే ఈ బిల్లు కాబట్టి ఈ లోగా త్వరిత పద్ధతిలో డైరెక్టు ఎలక్షనుకి సంబంధించిన సమగ్రమైన బిల్లు తేవాలని కోరుతూ విరమిస్తున్నాను.

(శ్రీ డి. వెంకటేశం :—అధ్యక్షా, ఈ రోజున ఈ పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తుల అమెండుమెంటు బిల్లును ఎందుకు ప్రవేశపెట్టవలసి వచ్చినదో అర్థము కాలేదు. గత సమావేశములో నేను వీటి ఎన్నికలను పోస్టుపోను చేయాలని ఒక కాల్ ఎటెన్షన్ ద్వారా అడిగితే మంత్రిగారు ఒప్పుకొనలేదు. Due to drought conditions prevailing and disturbances and reorganisation of panchayats—ఈ మూడు కారణాలవల్ల కనీసము పంచాయితీల ఎన్నికలు వాయిదా వేస్తారా అంటే ఖచ్చితముగా జరిపి తీరుతాము అని మంత్రిగారు చెప్పారు. మే నెలలో ఈ ఎన్నికలను వాయిదా వేస్తూ ఒక ఆర్డినెన్సును ఎందుకు ఇస్యూ చేయవలసివచ్చినదో అర్థము కాలేదు. ఆబ్జెక్ట్స్ అండ్ రీజన్స్‌లో ఏమీ కన్పించడము లేదు. What is the object of this amending Bill. What are the proposals of the Government. For what purpose has the Government postponed the elections. This has not been stated anywhere in the present Bill. The question is whether it is due to the present agitation or one to the reorganisation of panchayats or what is the reason? The object has not been mentioned anywhere in this Bill. Now, on the other hand, Sri Vavilala has expressed—వావిలాల గోపాల కృష్ణయ్యగారు వెంగళరావు కమిటీ రిపోర్టును పరిశీలన చేస్తారా అని అడిగారు. జిల్లా పరిషత్తుల అధ్యక్షుల, పంచాయతీ సమితుల అధ్యక్షుల సమావేశమును ఏర్పాటుచేసి పంచాయితీ ఆక్టును ఎలా తయారు చేయాలి, దీని దృక్పథమేమిటి అని కూలంకషముగా చర్చించి ఒక నివేదికను తయారుచేశారు. దానిపైన ఆలోచించడానికి వాయిదా వేశారా? కారణాలు ఏమీ తెలియపరచలేదు. ఏవో కొన్ని కారణాలవల్ల పొడిగించాము అంటారు. కనీసము పొడిగించిన పిరియడ్‌లో అయినా. Are you going to see that the reorganisation of panchayats is taken up, whether you are going to accept Vengal Rao Report. Are you going to see that the disturbance in Telangana subside—any one of these causes may be there. Ofcourse, I would request the Government to consider the following aspects. Due to the agitation and disturbances, please see that a solution is found. Secondly, the reorganisation of panchayats is a long-pending issue. Please make a note of it and see that the reorganisation of panchayats is done immediately. If these issues are discussed in Vengal Rao's report please consider whether there is any possibility of accepting the proposals made by that Committee. So without the objects being placed before the House, I thoroughly oppose this Bill. May I request the Minister to make note of the points made out by me for future guidance while piloting this Bill.

(శ్రీ కె. ప్రభాకరరావు :—అధ్యక్షా, రాష్ట్రములో ఉద్రిక్త పరిస్థితులు ఉండడమువల్ల ఎన్నికలను వాయిదా వేయాలని మంత్రిగారివద్దకు వెళ్ళి చెప్పి వున్నాము. డిస్టర్బ్డ్ కండిషన్సు వున్నప్పుడు ప్రజలలో రేషనల్ థింకింగ్ ప్రివెయిల్ అవుతుంది. ఎన్నికలను కండక్ట్ చేసివుంటే బాగుండేది అని సి. వి. కె రావుగారు చెప్పారు. ప్రజల అభిప్రాయాలు తెలిసివుండేవి అన్నారు. పొలిటికల్ టర్మాయిల్, డిస్టర్బ్డ్ కండిషన్సు సొసైటీలో ప్రివెయిల్ అయివున్నప్పుడు

మాసెస్‌లో రేషనల్ థింకింగ్ ప్రివెయిల్ కాదని నా అభిప్రాయము. జూలియస్ సీజరు డ్రామాలో సీజర్‌ని బ్రూటస్ చంపివేసినప్పుడు జనరల్ మాబ్ అంతా బ్రూటస్ మంచిపని చేశాడు అన్నారు. వెంటనే యాంటోనీ వచ్చి బ్రూటస్ ఇట్లా, ఇట్లా చేశాడు అవేటప్పటికి బ్రూటస్ ఈజ్ ఎ మర్డరర్ అన్నారు. అందువల్ల ప్రజలలో రేషనల్ థింకింగ్ వుండడానికి అవకాశము లేదు. The Government is justified in postponing the elections. అని అంటున్నారు. రిజర్వేషన్ ఆఫ్ పంచాయత్స్ అనేది లాంగ్ స్టాండింగ్ ఇస్యూ. దానిని సాల్వ్ చేస్తామని చెప్పడమేకాని ఇంతవరకు చేయలేకపోయారు. జూన్ 1970 నాటికి అయినా రిజర్వేషన్ ఆఫ్ పంచాయత్స్‌ను, రిడిస్ట్రిబ్యూషన్ ఆఫ్ వార్డ్సును చేసి, ఆప్పుడైనా ఒక క్లెమిన్ లేకుండా చేస్తారని కోరుతూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ బి. నిరంజనరావు :—అధ్యక్షా, ఈ బిల్లును వ్యతిరేకించడము కాదను కోండి. కారణాలు చెప్పకుండా ఈ బిల్లును తీసుకొనిరావడము ముంస్తే చల్లకు వచ్చి ముంత దాచినట్లుగా వున్నదని మనవిచేస్తున్నాను. ఎవరైనా ప్రెసిడెంటు రూలు పెట్టాలంటే ఏదో హైదరాబాదులోనో, లేక తెలంగాణాలో కొన్ని ప్రాంతాలలోనో అల్లరి వున్నంతమాత్రాన రాష్ట్రమునకంతకు ప్రెసిడెంటు రూలు ఎందుకు పెట్టాలని ఒక సమాధానము వస్తూవుంటుంది. ప్రభుత్వ ఉద్దేశ్యము ఎక్కడా చెప్పలేదుకాని అదే అయివుంటుందని ఊహించి చెబుతున్నాను. తెలంగాణాలో కొన్నిచోట్ల డిస్టర్బ్డ్ కండిషన్స్ వున్నవని రాష్ట్రము మొత్తము మీద ఈవిధంగా ఎన్నికలను వాయిదా వేసుకొంటూ పోవడము మంచిది కాదు. అది చెడుఫలితాలకు దారి తీస్తుందని మనవిచేస్తున్నాను. ఇంకొక సంవత్సరము వరకు ఎన్నికలు పెట్టే ప్రయత్నము లేదు. ఈలోగా కమీషనర్ అని పెట్టి జాప్యము జరిగేదానికన్న బైఫర్‌కేట్ చేయాలని అనుకొన్న పంచాయతీలను వెంటనే చేసి ఎన్నికలు పెట్టేదానికి ప్రయత్నము చేయడము మంచిది. ఫలానా తేదీ లోపల ఎన్నికలు పెడతామని స్పెసిఫిక్‌గా దీనిలో వుంటే బాగుండేది. మరల పరిస్థితులు అనుకూలముగా లేవుకాబట్టి ఇంకొక రి నెలలో, సంవత్సర మో పొడిగించేదానికి వీలు వుంది. పొడిగించరనే ధైర్యము కలుగచేయలేదు. ఫలానా తేదీ లోపల ఎన్నికలు జరుగుతాయని స్పెసిఫిక్‌గా వుండడము మంచిదని మనవి చేస్తున్నాను. మద్రాసు గ్రామ పంచాయత్స్ ఆక్టు ప్రకారము వున్న పంచాయత్స్ కాలమ్‌ని 3 సంవత్సరాలనుంచి 5 సంవత్సరాలకు పెంచాము. దీనివల్ల 3 సంవత్సరాలవుతున్నది. అధికారములో వున్నవారికి ఎప్పుడూ ఇక్కడ వుంటున్నామని, ప్రజా సమస్యలపైన కేంద్రీకరించకుండా ఇతర రాజకీయాలపైన వారి దృష్టిని కేంద్రీకరించేదానికి వీలుంటుంది. ఇంకొకసారి పొడిగింపును కోరకుండా ఎన్నికలు జరిపిస్తారని అనుకొంటూ విరమిస్తున్నాను.

శ్రీ పి. పిచ్చయ్య (పాల్వంచ) :—అధ్యక్షా, ఈ పొడిగింపు బిల్లును నేను బలపరుస్తున్నాను. రాష్ట్రములోని ఒక ప్రాంతములో అశాంతి పరిస్థితులు వున్నవి. నక్సలైట్సు ఉద్యమము ఒకప్రక్కన వున్నది. గ్రామాలలో దోపిడీలు, హత్యలు జరుగుతున్నవి. వ్యవసాయపనులు లేక గ్రామాలను విడిచిపెట్టి పోతున్న పరిస్థితు

లున్నవి. అక్కడ ప్రజలు లేనప్పుడు ఓటు చేయడమనేది ఎట్లా? అందువల్ల ప్రశాంత పరిస్థితులు వచ్చేవరకు ఎన్నికలను వాయిదా వేయడము అవసరమే. దానికితోడు తెలంగాణా ఉద్యమము వున్నది. స్కూల్సు నడవడము లేదు. శ్రీకాకుళం జిల్లాలో అరాజక పరిస్థితులున్నవి. బూర్గంపాడు, కొత్తగూడెం ప్రాంతాలలో ఎనము లేకుండా పోయిన గ్రామాలు వున్నవి. అందువల్ల ఎన్నికలను వాయిదా వేయడము అవసరమనే నేను మనవి చేస్తున్నాను. అందరూ దీనిని అంగీకరించాలని మనవిచేస్తూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య:—అధ్యక్షా, దీనిని గురించి నేను మాట్లాడదలచలేదు. కాని అబ్జక్ట్సు అండ్ రీజన్సు చూచిన తరువాత మాట్లాడవలసిన అవసరం ఏర్పడింది. అప్పుడు ఎందుకు పోస్ట్‌పోను చేశారని ప్రశ్నిస్తే ఏమి చెప్పారు—యీ చట్టం సమగ్రంగా లేదు, దానిలో కొన్ని మార్పులు తేవాలి అవి అవసరం అందువలన వాయిదా వేస్తున్నాం అన్నారు. బాగుందనుకున్నాం. అబ్జక్ట్స్ అండ్ రీజన్స్ చూస్తే దానికి భిన్నంగా ఉంది. డిస్టర్బ్డ్ కండిషనులని పెట్టారు. అంటే ఆఫ్టర్ థాట్ డిస్టర్బ్డ్ కండిషనులని వచ్చిందా, ఎపుడయితే ప్రశ్నకు సమాధానం చెప్పారో అప్పుడు అబ్జక్ట్స్ అండ్ రీజన్సులో ఆఫ్టర్ థాట్‌గా చేర్చడం వల్ల లాభం లేదు, అదే వాస్తవమయితే ఎందుకు వాయిదా వేయాలి? అని అడుగుతున్నాను. Why should you postpone? మీరు చెప్పినప్పటికి డిస్టర్బ్డు కండిషన్సు ఇంత త్వరగా లేవే. యీ డిస్టర్బ్డు కండిషన్ అయితే మీరు ఎప్పుడు నార్మల్సీ రెస్టోరు చేయకలుగుతారు. How are you going to solve? కాబట్టి డిస్టర్బ్డు కండిషన్సు క్రియేటియగా తీసుకుంటే మీరు ఎలక్షనులు జరపరు అని ఖాయంగా తేలుతుంది. అట్లాగయితే యీ ఎలక్షనులు జరిగినప్పుడు ప్రజాస్వామ్యంలో అయిదు సంవత్సరములలోకసారి చెరిడిక్ట్ ఇవ్వాలని ఉంది. ప్రజలు తీర్పు ఇవ్వాలి. తీర్పు ఇవ్వడానికి 5-10 సంవత్సరములు లేకపోతే యీ డెమక్రసీలో పంచాయితీ ఎలక్షనులు అనిపించుకుంటాయా? కాదుకదా. కాబట్టి మీరు పోస్ట్‌పోన్‌చేసిందే తప్పు, చేసినారుపో దానికి సమగ్రమయిన చట్టం తెచ్చి అయ్యా యీ పరిస్థితులలో దీనిలో ఉన్న డిఫెక్ట్స్ రెక్టిఫై చేస్తున్నాం కాబట్టి సమగ్రమయిన చట్టం తెస్తున్నాం దానికి యీ టైము పట్టింది అంటే సంతోషిస్తాం అని కాకుండా కండిషన్స్ మీదనే మీరు ప్రివైలు అయితే మీ వాదన తప్పు. టైము అడగడమే తప్పు. అయినా మేము చేయగల్గింది లేదు, ఆర్డినెన్సుతో వచ్చారు కాబట్టి. ఆర్డినెన్స్ రిప్లేస్ చేస్తూ టైము అడుగుతున్నారు కాబట్టి మేము చేసేది లేదు. కాబట్టి యీ ఆర్డినెన్స్‌ను ఆలోచనలేకుండా తీసుకురాకండి. ఇది ఆనాలోచితమయిన వ్యవహారం. టైగా అప్పుడే మీరు జరిపితే యీ ప్రాబ్లెం సాల్వ్ అయేది. ప్రజలు ఎప్పుడయితే ఇంత ఉద్రిక్తంగా ఉన్నారో వారి అభిప్రాయాలన్నీ ఎలక్షనులద్వారా వ్యక్తపరచే వారో లేకపోతే దానికి ఒక పరిష్కారమార్గంగా పొలిటికల్ టాంజర్ ఏర్పడి ఉందునో యీ పరిస్థితి ఇంత త్వరగా ఉండేదికాదు. ఏ కోణం నుంచి చూచినా యీ ఎలక్షనులు పోస్ట్‌పోను చేయడం తరువాత

దానికి ఒక సంవత్సరం టయిము ఆడగడం అవాంఛనీయమయింది. మంత్రివర్గం అడిగినచో మీరు ఇచ్చిన రీజన్సు సరిగా లేవు. కాబట్టి యీ బిల్లును విత్‌డ్రా చేసుకుని సమగ్రమయిన చట్టాన్ని అన్ని అంశాలతో తెండి. పంచాయితీ ఎలక్షనులు డైరక్టుగా జరుపుతామని ఆలోచన చేస్తున్నామన్నారు. సమితి ప్రసిడెంటు ఎలక్షను ఎట్లాగుండాలని దాని స్వరూప స్వభావాలు ఆలోచన చేయాలన్నారు. చైర్మను జిల్లా పరిషత్తు ఎలా ఎన్నుకోబడాలో చెప్పారు. ఇదంతా డెమక్రటిక్‌గా జరగాలన్నారు. యీ రోజు డెమక్రసీ లేదు. ఒక మంత్రికి మనం అర్జి పెట్టుకుంటే ఇంకొకమంత్రి ఆలోచన చేస్తే ఇక ఏ మంత్రి వచ్చి చేస్తాడో అర్థం కాదు. అలాంటి పరిస్థితిలో ఉన్న వ్యవహారాన్ని ఇప్పటికయినా ఆలోచించి యీ బిల్లును ఉపసంహరించుకోమని కోరుతున్నాను. కాంప్రహెన్సివ్‌గా మీరు ఒక బిల్లు తెస్తే అందరమూ ఒక సంవత్సరమో ఆరునెలలో ఆడిగితే సంతోషించి ఆలోచించడానికి వీలుంటుంది. కాకపోతే ఇది డెమక్రటిక్ మెతడ్ కాదని కేవలం డెమక్రసీ మెతడులో అంటే ప్రజాస్వామ్యం పరిపాలనలోనే మనం బ్యురోక్రాటిక్ అంటే దానికి భిన్నమయిన వ్యవహారం చేస్తున్నామని చెప్పక తప్పదు. అందువలన తీవ్రంగా ఆలోచించమని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. మునుస్వామి :—అధ్యక్షా, పంచాయితీ ఎలక్షనులు పోస్టుపోను చేయడం దేశంలో పరిస్థితులను అనుసరించి చేశామన్నారు. నిజంగా యీ సంవత్సరంలో ఎలక్షనులు జరిగితే యీ తెలంగాణా సమస్య సమసిపోయేది. దేశంలో ఉన్న అల్లకల్లోలం ఒక విధంగా శాంతించేది. ఎందుకంటె ఎన్నికలు ఒక ముఖ్యమయినఘట్టం. ఇటువంటి పరిస్థితులలో సరయిన నాయకుని ఎన్నుకోవాలనే దృక్పథంతో ప్రజానీకం ఉన్నప్పుడు ఇటువంటి ఆందోళనలకు దారితీయకుండా ఉండేవని మనవిచేస్తున్నాను. అయినా ఇది ఎక్కువచేయడం వలన ఇండైరక్టుగా సమస్యలు పెంచడానికి దారితీస్తోంది. అంటుకు రూల్సు ఉన్నప్పటికి ఆరుమాసాలు సంవత్సరం పొడిగించినప్పుడు ఏ విధమయిన సమస్యలు వచ్చినా పోస్టుపోను చేస్తే సరయిన ప్రాతిపదిక ఉండే అవకాశాలుండవు. పంచాయితీ ఎలక్షనులు, సమితి ఎలక్షనులు ప్రాబల్యం ప్రజలలో ఏ విధంగా ఉంటుందంటే ఎప్పుడయితే ఎలక్షనులయి పవరులోకి వచ్చిన తరువాత రెండుగ్రూపులు పర్వదు శాయి. పవరులో ఉన్న గ్రూపుకు మాత్రమే న్యాయం జరుగుతుంది, మిగిలిన వారికి జరగదు. ఇటువంటిది. ఇలా పెంచుకుంటూ పోతే అన్యాయాలుజరిగిన వాడు అన్యాయంలోనే ఉంటాడు న్యాయం జరిగే అవకాశంలేదు. వెంటవెంటనే మారిస్తే అన్యాయం జరిగేవాడు గుర్తించి మరొకరిని ఎన్నుకునే అవకాశాలుంటాయి. ఇటువంటివాటిని గుర్తించి ఇప్పటికయినా దానిని ఉపసంహరించుకుని ఎన్నికలు వెంటనే జరిగేటట్లు చేస్తారని అశిస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—అధ్యక్షా, మంత్రివర్గానికి ఒక అలవాటుంది. మనం కొనంటే వారు కాదంటారు, మనం కాదంటే వారు కొనంటారు. మార్చిలో

ఉన్న గొడవే మేలోకూడ ఉన్నది. మార్చిలో ఏవిధంగా నయినా పోస్టుపోను చేస్తారాఅంటే నేను ఏమాత్రం చేయను అన్నారు. కనీసం బైఫర్‌కేషను చేసి అయినా చేయండి అంటే నాకు నోటీసులేదు. ఆ నోటీసు ఇవ్వడానికి వ్యవధి లేదు బైఫర్‌కేషను చేయకుండానే చేసి తరువాతయినా ఎన్నికలు జరుపుదామంటే అది సాధ్యంకాదని చెప్పారప్పుడు, తీరా చూస్తే పోస్టుపోను చేశామన్నారు. ఎట్లాగు ఆర్డినెన్సు ఇచ్చాము, శాసనసభ ఆమోదం చేస్తుంది. అనేది తప్పవేరే ఉద్దేశంలేదు. యీ మాటన్నాం సభముందు, పోతే ఏమంటారో అనే వెనకముందు తనం యీ మంత్రివర్గానికి లేదు. ఇప్పటికయినా యీ బిల్లు సమగ్రంగాలేదు. మేము పోస్టుపోను అన్నాం కనుక మీరూ పోస్టుపోను అనండి, మిగతా విషయాలు ఆలోచించనక్కరలేదు. అంటారు. యీ బిల్లును ఏరూపంలోకూడ సమర్థించడానికి వీలులేదని మనవిచేస్తున్నాను. ఎందుకంటే యీ పంచాయితీ ఆక్టులో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరును పెడతామన్నారు. యీ సభముందు రెండు సంవత్సరాలుగా చేసిన వాగ్దానం అమలుచేయలేదు. పంచాయితీలకు అక్కడున్న భూములన్నీ స్వాధీనంచేస్తామన్నారు. అది లేదు. కనీసం పంచాయితీ ఆదాయం పెంచే టాంక్సు మొదలయిన వాటిలో ఉన్న చెట్లూ అవీ పంచాయితీల స్వాధీనం చేస్తామన్నారు. అదీలేదు. పోనీ ఎన్నికలు వెంగళరావు కమిటీ చెప్పినట్లు సర్‌పంచి డైరక్టుగా ప్రజలనుంచి ఎన్నుకోవాలంటే అదీలేదు. ఏ ఒక్కటి పూర్తి చేయలేదు. యీ ఎన్నికలను సరిగా రెండు సంవత్సరాల కాలంలో పెట్టి మూడు మైళ్ళు పోలింగు బూత్ పెట్టుతారు. మూడు మైళ్ళు స్త్రీ పురుషులు వెళ్లలేరు. ప్రజలు వ్యతిరేక మనుకున్నప్పుడు అవసరమయితే కాన్‌స్టిట్యూయన్సీ మారుస్తారు. తమకు అనుకూలమయినప్పుడు చట్టాలు తేవడమనేది ఉంది. యీ అలవాట్లు మాని ఒక సమగ్రమయిన చట్టాన్ని తేవాలి. సమగ్రంగా ఆలోచించి సమగ్రమయిన బిల్లును తేవాలని మనవి చేస్తూ కలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. సత్యనారాయణరావు (మేటపల్లి) :—అధ్యక్షా, అసలు ఈ బిల్లు తీసుకురావలసినటువంటి అవసరం లేదనుకుంటాను నేను. అసలు Act లోనే ఒక ఆరు మాసాలని ఉన్నది. అయితే ఒక సంవత్సరం చేశారు కాబట్టి, ordinance ప్రకటించారు. ఇంతకు ముందు మాట్లాడినట్లుగానే అసలు శాసన సభా సమావేశములో సభ్యులు పదేపదే అడిగినప్పుడు, స్పష్టంగానే, ఎట్టి పరిస్థితులలో వాయిదా వేయడానికి వీలులేదని assurance ఇచ్చారు. Assembly కి, అది ఇచ్చినటువంటి 1, 2 నెలలోనే మళ్లీ ordinance ప్రకటించారు. అంటే శాసన సభ్యులకు ఇచ్చినటువంటి assurance ప్రభుత్వం నిలుపుకోలేనప్పుడు ఈ ప్రభుత్వాని ఏ విధంగా నమ్మాలో అర్థం కాకుండా ఉన్నది. అయితే మార్చిలో ఎటువంటి అలజడి, అది ఏ రూపంలో ఉన్నదో, అట్లాగే ఏప్రిల్, మే, జూన్‌లో కూడా అంతకంటె తీవ్రంగా పరిస్థితులు ఉన్నాయని నేను అనుకోవడంలేదు. అయినప్పటికీ ఈ మాత్రం అలజడి ఉన్నప్పుడు మొత్తం రాష్ట్రంలో ఎన్నికలు

వాయిదా వేయవలసిన అవసరం కూడా లేదు అని ఎం ఎల్ ఎ గారు స్పష్టంగా అభిప్రాయ పడుతున్నాము. ఎన్నికలు జరిపి ఉంటే ప్రజలు ఎన్నుకోవడానికి అవకాశం ఉండేది. అయిదు సంవత్సరాలు ఉన్నట్టుగానే ఈ ... నుంచి మళ్లీ కొత్త వారిని ఎన్నుకోడానికి అవకాశం ఉండేది ... వలసింది. అవిధంగా చేయలేదు. సరే, ordinance వచ్చింది. ordinance వచ్చింది కాబట్టి బిల్లు ప్రవేశ పెట్టారు. అయితే ఈ వేళ తీసుకురావడం ఏలాగూ తీసుకు వచ్చారు గనుక ఆ తీసుకు వచ్చిన అవకాశాన్ని అయిన తీసుకొని సమగ్రంగా బిల్లు తీసుకురాలేదని మాబాధ ... అయితే గ ... 6,7 నెలలు time ఉన్నది. ఈ వేళ మళ్లీ ఇంకొక బిల్లు తీసుకువస్తామని అన్నారు తీసుకు వచ్చినప్పుడు, దీని కొరకు కాకుండా, మొత్తము పంచాయితీ రాజ్ బిల్లు తీసుకువచ్చి ఉంటె బాగుండేది. ఈ బిల్లులో, ఈవేళ పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తులు ఉన్నాయి, వాటికి co-option పద్ధతి ఉన్నది. నవీకరించిన, పరిషత్తుకు ఎన్నుకోబడిన co-opt చేసుకోవడం, ఆ co-option ద్వారా, ప్రజలచేత ఎన్నుకోబడినటువంటి ప్రతినిధులకు పంచాయితీ సమితి ప్రెసిడెంట్ అవడానికి, పరిషత్తు Chairman అవడానికి అవకాశం లేకుండా దొడ్డిదారిన ఎన్నుకోబడిన వారిని తీసుకువచ్చి ప్రవేశపెట్టిన సమితి ప్రెసిడెంట్లు, లేక పరిషత్తు Chairmanగా చేయడానికి పాత Act అవకాశం ఇస్తున్నది, ఆటువంటి పద్ధతి లేకుండా ... గా ఉండడానికి వెంగళరావు కమిటీ కొన్ని సూచనలు చేశారు. గత ఎనిమిదేళ్ళుగా శాసనసభ సమావేశములోకూడా చర్చల సందర్భములోకూడా వచ్చింది. గౌరవ సభ్యులు కూడా చెప్పారు. వెంగళరావు సిఫార్సులో support చేస్తూ, కనీసం ఆరైనా, అది democratic గా ఉన్నదా అంటె లేదనుకోండి, కానీ కనీసం ఆ ప్రాతిపదికనైనా తీసుకువస్తూ కొత్త బిల్లు తీసుకువస్తే ఎక్కువగా ఉపయోగకరంగా ఉంటుందని భావించినాము, దానిని మీరు తీసుకువచ్చే పరిస్థితి లేదనిమాత్రం స్పష్టంగా చెప్పడం జరిగింది. తిరిగి ప్రభుత్వము పునరాలోచన చేయాలని ఈవేళ ఎన్నికలు జరుగుతాయని అప్పుడే గ్రామాలలో ఒకరకమైన వాతావరణం వచ్చింది. Bifurcation సమస్య ఉన్నది. ఈవేళ వివిధ ప్రాంతాలలో రకరకాలుగా ఉన్నది. పాత Act లో ఇన్ని కిలోమీటర్ల దూరము, ఇంత జనాభా ఉండాలని ఉన్నది. దానికి Rules కూడా సక్రమంగా లేవు ఇది కాస్టీ వ్యాప్తంగా ఉన్న సమస్య, bifurcation సమస్యగూడా, ఇది ఒక నిర్దిష్టమైన పద్ధతి తీసుకొని గ్రామాలలో అవసరమైనటువంటి ప్రాతిపదికమీద స్పష్టంగా bifurcation ... అవసరం. దానిని వెంటనే తీసుకురాకపోతే గ్రామాలలో వంశపారంపర్యంగా ... bifurcation కూడా శక్రమమైన పద్ధతిలో బిల్లులో ... బిల్లులో ఉన్నట్లయితే, దానికి వచ్చిన Rules వెంటనే ... ఉన్నది. ఎలాగూ అవకాశము వచ్చింది ... ప్రతిపక్షము సమగ్రమైన బిల్లును తీసుకు ...

శ్రీ ఎం. సిన్నన్నాగయ్య (పత్తిపాడు): —అధ్యక్షా, ఈరోజు పంచాయితీ ఎన్నికలనుగురించి ప్రభుత్వము ఈబిల్లు ప్రవేశపెట్టి మరి ఇంకొకసంవత్సరంపాటు పొడిగించడములో ఎగిన reasons మటుగు ఏమీ కన్పించడములేదు. కాని ప్రభుత్వము తవ్యవధి, సంపత్సరం, పొడిగించేదానికిగాను ఏదైనా తగిన కొత్త మార్పులు, ప్రజలు ఉపయోగపడేవిధములతో తీసుకు వస్తూన్నారా అని చూస్తే అవేమీలేవు ఒక్క తెలంగాణా అజడివలన, ఇక్కడి పరిస్థితులనుబట్టి ఇది అవసరమని గమనించి ఉన్నట్లయితే, మరి ఆంధ్రప్రాంతములో ప్రశాంతంగానే ఉన్నది. అటువంటప్పుడు మరి ఆంధ్రప్రాంతములో ఎన్నికలు జరపడానికి అభ్యంతరాలు ఏమిటో అర్థం కావడంలేదు మరి ఒకవేళ ఆంధ్రలో ఒకమాటు, తెలంగాణాలో ఒకమాటు ఎందుకని, ఒకేమాటు అన్నిచోట్ల ఎన్నికలు పెట్టవచ్చుననే భావన ప్రభుత్వానికి తోచిఉన్నట్లయితే, మరి ఇప్పుడు Colleges ఆంధ్రప్రాంతములో నడుస్తున్నాయి గాని తెలంగాణా ప్రాంతములో ఇప్పటికీ సుమారు 6, 8 మాసాలుగా Colleges లేక విద్యార్థులు దెబ్బతింటున్నారు అదేవిధంగా ఆంధ్రలోఉన్న మద్యపాన నిషేధాన్ని అమలు పరుస్తామని అంటున్నారు, కాని తెలంగాణాలో లేదుకదా. Acts, Rules తెలంగాణాలోవేరు, ఆంధ్రలోవేరు ఈవిధంగా కొంత మనఅనుకూలాన్నిబట్టి ప్రభుత్వము నడిపించే చానికి సిద్ధపడుతున్నది. అందువల్ల మరి ఏదైనా ఇది ఒక ఆచరణ యోగ్యంగా ఉండే విధంగా Ordinance జారీచేసి సభవారి ఆమోదాన్నిపొంది కనీసం ప్రజలకు తృప్తి పెట్టేదానికి ఈ Act ను సవరించి మళ్లీ ఈకాలవ్యవధిలో ఎన్నికలుజరిపి ప్రజలు తమప్రతినిధులను ఎన్నుకొని. తద్వారా జిల్లాపరిషత్తు Chairman సమితిప్రసిడెంట్లు, పంచాయితీ సర్పంచ్‌లు ఏర్పడేవిధంగా సమగ్రమైన బిల్లును మళ్లీ తయారుచేసి తీసుకురావలెనని కోరుతున్నాను. తరువాత bifurcation ఉన్నది. ఈ major villages తరువాత hamlets, ఇవన్నీకూడా population బట్టికూడా direct గా ఆగామాలను separate చేసి ఈవ్యవధిలోపల కొత్త ఎన్నికలు ఏర్పాటు చేసే లోపల, వచ్చే శాసనసభలో తగినవిధంగా ఒకబిల్లు తీసుకురావాలని కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. సత్యనారాయణరావు (వర్ధన్నపేట): —అధ్యక్షా. ఈ పంచాయితీల సమితుల, జిల్లాపరిషత్తుల కాలపరిమితిని ఒకసంవత్సరానికి పెంచడం చాలా దురదృష్టమైనదని భావిస్తున్నాము. అంతేకాకుండా ప్రభుత్వం తలపెట్టినటువంటి అధికార దుర్వినియోగానికి ఇది ఒక తార్కాణం అని మనవిచేస్తున్నాను. మనకు ప్రజాస్వామ్య సాంప్రదాయాలు ఉన్నాయి, ఒక చట్టముఉన్నది. అయిదేళ్ల కాలపరిమితి ఉన్నది. పంచాయితీ అధ్యక్షులకు కానివ్వండి, జిల్లాపరిషత్తు అధ్యక్షులకు కానివ్వండి, ఒకసంవత్సరంపాటు మనమం పొడిగిస్తున్నాము అంటే ప్రతిపక్షాభిప్రాయం ఉన్నదని అడుగుతున్నాను. గౌరవనీయులు ప్రభుత్వ పక్షంవారిని తీసుకోవాలి. ఇటీవల [illegible] ఉంటు విజయం [illegible] Elections వచ్చే అవకాశం

తగినటువంటి ప్రాతినిధ్యం లేదని పంచాయితీరాజ్యం వచ్చినప్పటినుండి హరిజన ఎం. ఎల్. ఏలము చెబుతున్నాము. జిల్లా పరిషత్ లు సమితులు ప్రజల యొక్క సంస్థలు. అందులో ఉపాధ్యాయులను, క్లర్క్‌ను బంట్రోతులను వేసినపుడు హరిజనులను ఎందుకని ఉద్యోగాలలో వేయుటం లేదు. మంత్రిగారు "మేము ధర్మం సరిగా, నాలుగు పొదాల మీద నడిపిస్తున్నాము; హరిజనులకు ఎక్కడా అన్యాయం జరగలేదని అన్నారు. ఎస్. ఎస్. ఎల్. సి. పాసైనవారు, పోయినవారు, బి. ఇడి పాసైనవారు హరిజనులు తిండిలేకుండా జిల్లా పరిషత్‌లలో, సమితులలో ఉద్యోగాలు దొరకక, అనేక ఇబ్బందులు పడుతున్నారు. దానికి కారణం— సెలక్షన్ కమిటీలలో హరిజనుల శాతానికు ప్రాతినిధ్యం రిప్రజెంటేషన్ లేదు. ఆ సెలక్షన్ కమిటీలలో హరిజనులను కూడ ఒక సభ్యుడిగా వేసుకోండి. అట్లాచేస్తే ఆ హరిజన సభ్యుడు సెలక్షన్ కమిటీలో ఉండి హరిజనులకు ఉన్న రిజర్వేషన్ 14 పర్సెంట్ అన్నది సరిగా జరిగేటట్లు చూడటానికి, తదితరులకు కూడ ఉద్యోగ సౌకర్యాలు కల్పించటానికి తోడ్పడతారు. మేము ఐదారు సంవత్సరాల నుండి యీ విషయం గురించి ప్రభుత్వానికి రిప్రజెంట్ చేసినా ప్రభుత్వం వినిపించుకోలేదు. ఈ పంచాయితీరాజ్యం విషయంలో ప్రజలలో ఎంత అసంతృప్తి ఉన్నదో సభ్యులందరికీ తెలుసు; మంత్రిగారికి కూడ తెలుసు. నేను ఉన్న ఊళ్ళో—చినగొండ్లలో 10 వేల రూ.ల రోడ్ బ్రిడ్జి కట్టమని మేము ప్రభుత్వమునకు 10 సంవత్సరాల నుండి చెబుతూనే ఉన్నాము. ఇదివరకు ఉన్న పంచాయితీరాజ్ మంత్రిగారి హయాములో యీ బ్రిడ్జి కట్టటానికి నిర్ణయం అయినది. ఆ మంత్రిగారి టరమ్ అయినది. ప్రస్తుతం ఉన్న పంచాయితీ రాజ్ మంత్రిగారికి కూడ పదేపదే చెబుతున్నాము. ఆ గ్రామంలో నిత్యం స్త్రీలు, పురుషులు మూడువేలమంది నడిచే బ్రిడ్జి అది. ఆ బ్రిడ్జి కట్టనందువల్ల అక్కడి ప్రజలు చాలా అవస్థలు పడుతున్నారు. ఇంతవరకు ఆ బ్రిడ్జి కట్టకపోవటానికి కారణం— ఆ గ్రామం శాలుకు ప్రెసిడెంటు ఆ సమితి ప్రెసిడెంటుకు వోటు ఇవ్వలేదని. నా రిప్రజెంటేషన్ కూడ అతడికి సరిగా పడలేదని— ఇట్లాంటి ఉద్దేశ్యంతో ఆ బ్రిడ్జి కట్టకపోవటం వల్ల మూడువేలమంది స్త్రీలు పురుషులు ప్రతి నిత్యం ఆలోచామచందాగి అని పడుతున్నారు. నేను ఇక్కడి నుండి తిరిగి సంచి పుచ్చుకొని ఇంటికి వెళ్ళగానే నాఇంటి దగ్గర ఉన్న పిల్లలు—నా కుటుంబంలో ఉన్న భార్య నాకు సరైన ఆహారం కూడ ఇవ్వటం లేదు అధ్యక్షా! "నీవు ఇంత సీనియర్ మెంబరువు. 20 సంవత్సరాల నుండి మెంబర్‌గా ఉండి, యీ పదివేల రూ.ల పని అయినా చేయించలేకుండా ఉన్నావు" అని అంటున్నారు. ఇంతవరకు ఆ బ్రిడ్జి కట్టలేదు. ఆ గ్రామ పంచాయితీ బోర్డు ప్రెసిడెంటుగారు ఆ సమితి ప్రెసిడెంటు గారికి వోటు ఇవ్వనందువల్ల, ఆ పంచాయితీ ప్రెసిడెంట్‌గారు నాకు అనుకూలుడు అయినటువంటి మనిషి అవటం వల్ల ఆ పని కాలేదు. అయితే అక్కడ ఉన్న బి. డి. ఓ చాల ఉత్తముడు. ఒక మహత్తీయుడు వచ్చారు. ఆ బి. డి. ఓ. యీ బ్రిడ్జికి జనరల్ ఫండులో శాంక్షన్ చేయించి, అందుకొరకు 12 వేల రూ.లను శాంక్షన్ చేశారు. అధ్యక్షా! పంచాయితీరాజ్యంలో ఇపుడు మైనారిటీ కులస్థులకు

స్థానంలేదు. ఆయనను అమాంతంగా మాజీవిడు ట్రాన్స్‌ఫర్ చేశారు. మళ్ళీ కొత్తగా వచ్చిన బి. డి. ఓ ఆ సమితి ప్రెసిడెంట్ కలిసి ఆ పని కాకుండా చేశారు. రామస్వామిగారే ఆ బ్రిడ్జి ప్రారంభోత్సవం చేశారు. ఆయన మంత్రి కూడ అయిపోయింది. ఆ బ్రిడ్జి ఫౌండేషన్ రాయి అలాగే వున్నది. ఇలాంటి పొలిటికల్ విషయాలు గ్రామ లెవెల్‌లో వున్నాయి. ఒక్క హరిజనుడిది కాదు. ఒక్క గున్నయ్య కుటుంబానికి సంబంధించినది కాదు. గ్రామస్థులకు సంబంధించినది. మూడు వేలమంది స్త్రీ పురుషాములు ప్రతిదినం కాశీవిశ్వేశ్వరస్వామిని పార్థిస్తున్నాగు. ఈ పంచాయితీరాజ్యం నుండి మాకు తప్పించమని, ప్రతిరోజు విశ్వేశ్వరుని కోవెలలో పార్థన చేస్తున్నారు. ఇలాంటిది లేకుండా, ప్రజాహితమైనటువంటి పని ఒక మంత్రిగారికో, సెక్రటరీగారికో యిచ్చినప్పుడు అది జరిగించా లేదా అనేది చూడకుండా ఉన్నందుకుగాను చాల కష్టంగా యున్నది. ఇలాంటి సందర్భంలో పంచాయితీరాజ్యం ఉండడమా లేదా అనేదానికి శాసన సభ్యులందరితోటి నేను ఏకీభవిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:— పంచాయితీ బిల్లు వచ్చినదిగదా అని పంచాయితీరాజ్య పరిపాలన అంతా మీరు విమర్శిస్తే ఎలాగ? పంచాయితీ డిమాండ్‌పైన మాట్లాడితే అర్థం ఉన్నదిగాని క్లాజెస్‌కు మీరు మాట్లాడే విషయాలకు సంబంధం లేకుండా ఏదో అవకాశం దొరికిందిగదా అని ఊరికే మాట్లాడితే ప్రయోజనం లేదు. సంవత్సరమో ఆరు మాసాలో ఆర్డినెన్స్ ద్వారా పొడిగించారు. దానిని యిప్పుడు ఖాయం చేయమంటున్నారు. పంచాయితీ డిమాండ్ వచ్చినప్పుడు ఈ విషయాలన్నీ మాట్లాడినాఅర్థం ఉన్నది మీ ప్రాంతాలలో పంచాయితీ బోర్డువారు, సమితివారు అక్రమాలు చేసి సక్రమంగా పనులు చేయకపోతే విమర్శించినా అర్థం ఉన్నది దీనిపైన గంటన్నర నుంచి చర్చ జరుపుతున్నారు. ఇంకా 15 మంది సభ్యులు మాట్లాడాలి. ఇంకా ఎంతమంది మాట్లాడదలచుకొన్నారో నాకు తెలియదు.

శ్రీ పి. గున్నయ్య:— హరిజనులకు పంచాయితీరాజ్యంలో అన్యాయం జరుగుతున్నది. కాబట్టి జిల్లా పరిషత్‌లో సమితిలో హరిజన మెంబరు ఉండే విధంగా అమెండ్‌మెంట్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. రామస్వామి:— అధ్యక్షా! నేను గౌరవసభ్యులు చెప్పిన విధంగా ఎన్నికలు జరపాలని పట్టుదలతోనే చెప్పినాను. అప్పుడే గౌరవ సభ్యులంతా వాయిదా వేయాలని చెప్పినారు. మార్చినెలలో పరిస్థితులకు బట్టి జరపాలని అనుకొన్నాను. ఉత్సాహంతో పట్టుదలతో జరుపుదాము అనుకొన్నాము. మే నెలలో అపోజిషన్‌లో వుండే గౌరవ సభ్యులు ఎక్కువమంది గట్టిగా పట్టువట్టారు. మే నెలలో నేను రెవ్యూ చేసినాను. శెలఁగాణ ఉద్యమం అనండి, నక్సలైట్ ట్రబుల్ అనండి, యితర విషయాలు కానీయండి:

పంచాయితీ ఎన్నికలు జరగాలంటే యించుమించుగా జనరల్ ఎలక్షన్స్ అంత పని జరగాలి. మొత్తం అందరు ఉద్యోగస్థులు పంచాయితీ ఎన్నికలలో పాల్గొనవలసి యున్నది. ప్రజలు పాల్గొనాలి, ఉద్యోగస్థులు పాల్గొనాలి. ఇంక ఏ పని చేయకుండా మాసం దినాలు ఈ పనిమీద ఉంటేనే యిది జరుగుతుంది. అందుచేత యిదంతా చేయగలమా, ఉద్యోగస్థులకు అంత తీరుబడి ఉన్నదా? చేయగలరా అనేది కూడ మేము ఆలోచించాము. ప్రజలకు సౌకర్యం ఉన్నది అనుకోండి, గాని ఉద్యోగస్థులయొక్క శక్తికూడ మనం చూడాలి. లా అండ్ ఆర్డర్ సిట్యుయేషన్ చూస్తే యిది చేయగలరా అని ఆలోచించాము. కష్టం, ఒక సంవత్సరం వాయిదా వేస్తే మంచిదని అనుకున్నాము. ఇదివరకు పంచాయితీ యాక్ట్‌లో ఒక సంవత్సరం పొడిగించడానికి అధికారం ఉన్నది. దీనిలోకూడ ఒక సంవత్సరం పొడిగించడానికి అధికారం కావాలి, తీసుకుందామను అనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి కలిగింది. గౌరవసభ్యులు చెప్పినట్లుగా బైఫర్‌కేషన్ రూల్స్ యిస్యూ చేసినాము. కలెక్టర్స్‌కు ఇన్‌స్ట్రక్షన్స్ యివ్వడం జరిగింది. ఆ రూల్స్ టేబిల్ మీద రెండు మూడు దినాలలో పెడతాము. తరువాత అమాల్గమేషన్‌కు రూల్స్ చేద్దాము అనుకున్నాము. కాని యాక్ట్ అమెండ్ చేయాలని మాకు సలహా చెప్పినందువల్ల లేదు యాక్ట్ అమెండ్ చేసేటప్పుడు దానిలో ఈ విషయం తీసుకుంటాము అని మనవిచేస్తున్నాను. యాక్ట్ అమెండ్ చేద్దామనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉన్నదని మనవిచేస్తున్నాను. సంవత్సరం వాయిదా పడినట్లయితే అమెండ్‌మెంట్ కూడ పూర్తి అవుతుంది. ఒక సంవత్సరం ఎందుకు పెట్టినామంటే— పంచాయితీలను ఒక సంవత్సరం ఎక్స్‌టెండ్ చేసినందువల్లనే యిది అవసరం వచ్చినది. పంచాయితీలు ఎక్స్‌టెండ్ చేసిన తరువాత ఆ పంచాయితీలే రి నెలల తరువాత ఎలక్షన్ చేసుకోకుంటే పాత పంచాయితీలే ఎన్నుకోవలసి వుంటుంది. అట్లాగే కోఆప్షన్ మెంబర్స్, అట్లాగే స్టాండింగ్ కమిటీ మెంబర్స్. అందుచేత అన్ని పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్‌లు కూడ సంవత్సరం వాయిదా కావలసివచ్చినదని మనవి చేస్తున్నాను.

Mr. Speaker :—The question is :

"That the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1969 be read a first time."

The motion was adopted.

Sri T. Ramaswamy :—Sir, I beg to move :

"That the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1969 be referred to the Regional Committee for consideration and report to the Assembly".

Mr. Speaker :—Motion moved.

Mr, Speaker :—Sri C. V. K. Rao has given an amendment.

Sri C. V. K. Rao :—Sir, I beg to move :

"That the Bill be circulated for the purpose of eliciting public opinion".

Mr. Speaker :—Amendment moved.

(Pause)

Mr. Speaker :—The question is :

"That the Bill be circulated for the purpose of eliciting Public opinion."

The motion was negatived.

Mr Speaker :—The question is :

"That the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1969 be referred to the Regional Committee for consideration and report to the Assembly.'

The motion was adopted.

The Hyderabad Municipal Corporations (Amendment) Bill 1969.

Mr. Speaker :—I request the Minister for Municipal Administration to move the motion for the first reading, viz., the Hyderabad Municipal Corporations (Amendment) Bill, 1969.

The Minister for Municipal Administration (Sri N. Chenchurama Naidu) :—Sir, I beg to move :

